ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :216 30 మంగళవారం, జూన్ 2026 పేజీలు : 12 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


PJV
ప్రజా వీక్షణం టీవి
Subscribe

## నగరంలో స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

- వచ్చే అసెంబ్లీకి ఇప్పటి నుంచే కసరత్తు- పార్టీ శ్రేణులకు కిషన్ రెడ్డి పిలుపు

హైదరాబాద్,జూన్29 (ప్రజా వీక్షణం)

మనమందరం ఇప్పటి నుంచే ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న మూడు కార్పొరేషన్ ఎన్నికలతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం ఈ రోజు నుంచే క్షేత్రస్థాయిలో పని ప్రారంభించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.







# ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం

## - ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్కరన మోడీ

విక్టోరియా,జూన్29 (ప్రజా వీక్షణం)

భారత్-సీషెల్స్ మధ్య ఉన్న చిరకాల స్నేహబంధానికి అద్దం పట్టేలా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుగుతోంది. మూడు రోజుల అధికారిక పర్యటనలో భాగంగా సీషెల్స్‌కు వెళ్లిన ప్రధాని నరేంద్ర మోదీ.. ఆ దేశ జాతీయ దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం భారత ఆర్మీ, నౌకాదళ దళాలు కవాతు నిర్వహించగా.. వారికి గౌరవ సూచకంగా ప్రధాని మోదీ లేచి నిలబడటం కార్యక్రమానికి విశేషంగా నిలిచింది. రాజధాని విక్టోరియాలో నిర్వహించిన గో÷-డలెన్ జూబ్లీ పరేడ్‌లో భారత ఆర్మీకి చెందిన అస్సాం రెజిమెంట్ సైనికులు, భారత నౌకాదళానికి చెందిన సిబ్బంది కవాతు నిర్వహించి ఆకట్టుకున్నారు. ముఖ్యంగా అస్సాం రెజిమెంట్ జవాన్లు తమ ప్రసిద్ధ రెజిమెంటల్ గీతం 'బద్లు రామ్ కా బదన్' ఆలపిస్తూ మార్చ్ చేయడం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భారత నౌకాదళానికి చెందిన అత్యాధునిక స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తార్కష్, స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన ఐఎన్ఎస్ ఇక్షాక్ సర్వే నౌకలూ పాల్గొన్నాయి.

వివరాలు 2లో

# జీవితం అంటే వందమీటర్ల పరుగుపందెం కాదు

- ఓపిక, నిలకడ శక్తితో చేపట్టిన పనులు పూర్తి చేయాలి - వీబీఐటీలో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో నితిన్ నబీ- వర్చువల్‌గా పలు జిల్లాల కార్యాలయాలు ప్రారంభం- తెలంగాణలో బిజెపి అధికారానికి ఎంతో దూరం లేదని వ్యాఖ్య

హైదరాబాద్,జూన్29 (ప్రజా వీక్షణం)

జీవితం వంద మీటర్ల పరుగుపందెం కాదని.. మన ఓపికకు పరీక్ష అని భాజపా జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ వీబీఐటీ క్యాంపస్‌లో వికసిత్ భారత్ స్టూడెంట్స్ కాంక్లేవ్‌లో ఆయన పాల్గొన్నారు. భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు.

వివరాలు 2లో







## గ్రామీణాభివృద్ధి పథకాల్లో తెలంగాణ వెనకబాటు

- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జూన్29 (ప్రజా వీక్షణం)

గ్రామీణ పథకాల అమలులో తెలంగాణ వెనుకబడి ఉందని కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయా పథకాల అమలును పరిశీలించినప్పుడు ఇది కనిపించిందన్నారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్రంపై ఆయన వ్యాఖ్యలు చేశారు. సోమవారం న్యూఢిల్లీలో గ్రామీణాభివృద్ధి పథకాల అమలుపై మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది.

## కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాలు అభివృద్ధి సాధ్యం



- వీబీ జీ రామ్ జీ పథకంపై అభ్యంతరాలున్నాయ్
- పాత విధానంలోనే 75 శాతం కాంపోనెంటట్ కొనసాగించాలి- 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు- గ్రామీణాభివృద్ధిశాఖ సమావేశంలో సీతకక్క స్పష్టీకరణ

న్యూఢిల్లీ,జూన్29 (ప్రజా వీక్షణం)

కేంద్ర ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి పథకాలకు సంబంధించి తీసుకువస్తున్న సరికొత్త నిధుల విధానాలపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వీబీ జీ రామ్ జీ పథకంపై అభ్యంతరాలను కేంద్రానికి మంత్రి సీతక్క తెలియజేశారు. సోమవారం ఢిల్లీలో జాతీయ గ్రామీణాభివృద్ధి సదస్సుకు సీతక్క హాజరయ్యారు.

వివరాలు 2లో



## ఖమ్మంలో భారీ వర్షాలతో సిఎం ఆశీర్వాద సభ రద్దు

- నేడు శిల్పకలా వేదికగా రైతభరోసా నిర్వహణ

హైదరాబాద్,జూన్ 29 (ప్రజా వీక్షణం)

ఖమ్మం జిల్లా మధిరలో మంగళవారం జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ రద్దయ్యింది. వర్షాల కారణంగా సభ నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో మధిరలో జరగాల్సిన సీఎం రేవంత్ రెడ్డి సభలో మార్పులు చేశారు.

వివరాలు 2లో




## దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతి

- హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలి
- రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలి
- ప్రారంభానికి ప్రధాని మోడీకి ఆహ్వానం
- నిర్మాణ సంస్థలతో సిఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,జూన్29 (ప్రజా వీక్షణం)

యావత్ దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతిని నిర్మిస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ ప్లస్‌గా అమరావతి నిర్మాణం జరగాలని అన్నారు.



వివరాలు 2లో

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

- రుణమాఫీ, రైతుభరోసాలో అన్నీ అబద్దాలే
- రైతులకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపిన వేముల



నిజామాబాద్,జూన్29 (ప్రజా వీక్షణం)

అన్నదాతలకు మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలిపారు. రైతులు ఆనందంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వారి కష్టఫలితమే మనం ముద్ద మింగుతున్నామని అన్నారు.అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతులను పూర్తిగా విస్మరించిందన్నారు.

## కొడంగల్‌లో 33వేల డూప్లికేట్ ఓట్లు



- రేవంత్ గెలిచింది ఆ ఓట్లతోనే
- టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు

హైదరాబాద్,జూన్ 29 (ప్రజా వీక్షణం)

దేశంలో ఇప్పటి వరకు ఎనిమిది సార్లు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ జరిగిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వ్యాఖ్యానించారు. బోధన్ నియోజకవర్గంలో ఏడాదిలో 7 వేల ఓట్లు తీసేశారని.. ఈ విషయంపై ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ప్రజావీక్షణం దినపత్రిక
ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

## సంపాదకీయం

# మళ్లీ మొదటికొచ్చిన పశ్చిమసియా !

ట్రంప్ ప్రపంచానికి పట్టిన పీడలాగా తయారయ్యాడు. అటు దేశ ప్రజలకు, ఇటు ప్రపంచ ప్రజలకు ఎప్పుడీ పీడ విరగడ అవుతుందా అని ఎదురు చూస్తున్నారు. శాంతి చర్చల అనంతరం ఒప్పందం చేసుకున్న తరవాత కూడా ఇరాన్‌పై మళ్లీ దాడులు చేయడంతో పశ్చిమాసియాను మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకుంటున్నాయి. ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు, చర్యలకు పొంతన లేకుండ ఆపోయింది. దీంతో మళ్లీ యుద్ధం వస్తుందా అన్న భయంలో అనేక దేశాలు ఆందోళన చెందుతున్నాయి. ఇకపోతే ఇటలీవల చేసుకున్న ఒప్పందాన్ని కూడా ట్రంప్ ఖాతరు చేయలేదు. దీంతో అమెరికా, ఇరాన్ మధ్య అవగాహన ఒప్పందానికి పురిట్లోనే గండిపడింది. శనివారం మొదలైన పరస్పర దాడులు ఆదివారం మరింత ఉధృతం కావడంతో మళ్లీ పరిస్థితి మొదటికి వచ్చిందా అన్న ఆందోళన కలుగుతోంది. దాడులు ఆపకుంటే ఇరాన్‌ను భూమ్మీదే లేకుండా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోమారు హెచ్చరించగా... తమ జోలికి వస్తే అమెరికాకు నరకం చూపిస్తామంటూ ఇరాన్ కూడా అంతేదీటుగా స్పందించింది. దీనితో పరిస్థితి మళ్లీ మొదటికి వస్తుందేమోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. హోర్ముజ్ జలసంధిలో తమ మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రయాణిస్తోందంటూ ఎవర్ లల్లీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ డ్రోన్ దాడి చేయడంతో ఉద్రిక్తత మొదలైంది. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందంటూ.. శనివారం హోర్ముజ్ జలసంధికి సమీపంలో ఇరాన్‌లోని లక్ష్యాలపై అమెరికా యుద్ధ విమానాలతో దాడులు చేసింది. దీనితో గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపైకి ఇరాన్ డ్రోన్లు క్షిపణులను ప్రయోగించింది. అమెరికా దాడులపై ఇరాన్ దీటుగా స్పందించింది. కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా స్థావరాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. కువైట్‌లోని అలీ అల్ సలేం వైమానిక స్థావరం, బహ్రెయిన్ పోర్ట్ సల్మాన్ వద్ద ఉన్న అమెరికా ఐదో నావికాదళ స్థావరం సహా ఎనిమిది కీలక సైనిక కేంద్రాలను ధ్వంసం చేశామని ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ (ఐఆర్‌జీసీ) పేర్కొంది. అమెరికా చేసే ఎలాంటి దాడులకైనా మా స్పందన అత్యంత విధ్వంసకరంగా ఉంటుందని హెచ్చరించింది. కాగా, తమ దేశంవైపు వస్తున్న క్షిపణులు, డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలతో విజయవంతంగా అడ్డుకుంటున్నామని కువైట్ ప్రకటించింది. అయితే హోర్ముజ్ జలసంధిలో పనామా జెండాతో ప్రయాణిస్తున్న భారీ చమురు ట్యాంకర్ నౌక 'కికు'పై శనివారం రాత్రి దాడి జరిగింది. ఇది ఇరాన్ పనేనంటూ అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం తెల్లవారుజామున పర్షియన్ గల్ఫ్‌లోని ఇరాన్ దీవి 'ఖెష్మ్'పై, హోర్ముజ్ జలసంధి సమీపతీరంలోని సిరిక్, బందర్ ఈ లెంగే నగరాల్లో 10 ప్రాంతాలపై భారీస్థాయిలో దాడులు చేసింది. ఇరాన్ నిఘా, కమ్యూనికేషన్ వ్యవస్థలు, గగనతల రక్షణ వ్యవస్థలు, డ్రోన్లు, సముద్ర మందుపాతరల నిల్వ కేంద్రాలను ధ్వంసం చేసినట్టు ప్రకటించింది. ఈ దాడులకు సంబంధించి 38 సెకన్ల వీడియోను విడుదల చేసింది. పరస్పర దాడు లు కొనసాగుతున్నా హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు కొనసాగుతున్నాయని.. అమెరికా నౌకాదళం పూర్తి అప్రమత్తత ఉందని పేర్కొంది.అమెరికా, ఇరాన్ చర్చలకు మధ్యవర్తిగా ఉన్న పాకిస్థాన్.. తాజా ఉద్రిక్తతలను తగ్గించేందుకు ప్ర యత్నాలు మొదలుపెట్టింది. దీనిపై పాక్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఇరుదేశాల ప్రతినిధులను సంప్రదించారు. కాల్పుల విరమణ, అవగాహన ఒప్పందానికి కట్టుబడి ఉండాలని కరారు. ఇక యూరోపియన్ యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కాజా కల్లాస్, బహ్రెయిన్ విదేశాంగ మంత్రి రషీద్ కూడా ఇషాక్‌దార్‌తో మాట్లాడారు. కాగా కువైట్, బహ్రెయిన్‌లపై ఇరాన్ దాడులను గల్ఫ్ దేశాల కూటమి 'గల్ఫ్ కోఆపరేషన్ కౌన్సిల్ (జీసీసీ)' ఖండించింది. వెంటనే దాడులు ఆపాలని విజ్ఞప్తి చేసింది. అమెరికా చేసే ప్రతీ దాడికీ తమ ప్రతిదాడి ఉంటుందని ఐఆర్‌జీసీ హెచ్చరించింది. కాల్పుల విరమణను అమెరికాయే ఉల్లంఘిస్తోందని, ఇది ఇలాగే కొనసాగితే శాంతి ఒప్పందం కోసం జరుగుతున్న దౌత్య ప్రయత్నాలన్నీ నిలిచిపోతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐఆర్‌జీసీ నావికాదళ కమాండర్ ప్రకటన చేశారు. గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ దాడులను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీవ్రంగా తప్పుబట్టారు. అవగాహన ఒప్పందాన్ని ఇరాన్ ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. ఇరాన్ మళ్లీ కాల్పు ల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో మా సైన్యం దాడులు చేయాల్సి వచ్చింది. ఇరాన్ ఎప్పటికీ పాఠం నేర్చుకునేలా కనిపించడంలేదు. మా సహనానికి హద్దు అంటూ ఉంటుంది. అది దాటితే మేం సైన్యంతోనే పని పూర్తి చేయాల్సి వస్తుంది. అదే జరిగితే ఇక ఇరాన్ అనే దేశమే ఉండదని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు.విదేశాల నుంచి భారత్‌కు సరుకు రవాణా చేస్తున్న ఏడు కార్గో నౌకలు గత మూడు రోజుల్లో హోర్ముజ్ జలసంధిని దాటాయి. వీటిలో 65 వేల టన్నుల రసాయన ఎరువులు తీసుకొస్తున్న రెండు నౌకలు శనివారం ఈ మార్గం గుండా వచ్చాయి. అంతకుముందు రోజు లక్ష టన్నులకు పైగా ముడి చమురుతో 'దేశ్ సురక్ష' ట్యాంకర్, 18,732 టన్నుల సరుకుతో 'ప్రభు పార్వతి' నౌక ఇదే మార్గం గుండా భారత్‌కు వచ్చాయి. ఇవిగాక మరో రెండు విదేశీ నౌకలు ఇదే మార్గంలో ప్రయాణించాయి. హోర్ముజ్ ద్వారా భారత్‌కు పర్షియన్ గల్ఫ్‌లో వేచి ఉన్నాయి.

# జీవితం అంటే వందమీటర్ల పరుగుపందెం కాదు

మొదటిపేజీ తరువాయి

రాజకీయాల్లో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారని ఓ విద్యార్థి అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. చిన్న వయసులోనే అనుకోకుండా రాజకీయాల్లోకి వచ్చాను. రాజకీయాల్లోకి వచ్చాక నా భవిష్యత్తుపై గందరగోళంలో పడ్డాను. ఏ పని చేసినా నాదైన ముద్ర ఉండాలని గట్టిగా అనుకున్నాను. అప్పగించిన పనిని నిబద్ధతతో పూర్తి చేయడమే నా బలం. వేగంగా లక్ష్యాలు చేరాలనే ఆరాటంలో నేటి యువత ఉంది. ఏ పనినైనా ఓపిక, నిలకడ, శక్తితో చేసినప్పుడే ఫలితాలు వస్తాయని అన్నారు. ఇదిలావుంటే రంగారెడ్డి జిల్లా రూరల్ భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయాన్ని నితిన్ నబీన్ ఘనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు వర్చువల్ విధానం ద్వారా మరో 9 జిల్లాల పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నితిన్ నబీన్ మాట్లాడుతూ.. నాటి నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కల్పించిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్‌కు, అలాగే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్‌లో నాడే తెలంగాణ వాణిని బలంగా వినిపించిన దివంగత నేత సుష్మా స్వరాజ్ సేవలను కూడా ఆయన ఈ సందర్భంగా స్మరించుకున్నారు. గతంలో దేశవ్యాప్తంగా బీజేపీ కేవలం రెండు లోక్‌సభ స్థానాలు గెలిచినప్పుడు.. అందులో ఒకటి తెలంగాణ నుంచేనని నితిన్ నబీన్ గుర్తుచేశారు. ఈ స్థాయికి చేరడానికి ఎంతో మంది పార్టీ కార్యకర్తలు తమ ప్రాణాలను త్యాగం చేశారని కొనియాడారు. తెలంగాణకు లీడర్లు ఎంతో దూరం లేరని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి మూలలోనూ కమలం వికసించి, భగవాధ్వజం ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై బీజేపీ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని, ప్రజావ్యతిరేక పద్ధతులను అవలంబిస్తున్న ఈ ప్రభుత్వాన్ని గద్దె దించుతారని హెచ్చరించారు. పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో ఆటంకాలు ఎదురైనా తీవ్రంగా సంఘర్షణ చేసి ఎలాగైతే విజయం సాధించామో, తెలంగాణలోనూ అదే పునరావృతం అవుతుందన్నారు. బెంగాల్‌లో పార్టీని గెలిపించిన సునీల్ బన్సల్ ఇక్కడే ఉన్నారని, తెలంగాణలో కూడా అంతకన్నా ఎక్కువ కష్టపడి పార్టీని గెలిపించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆకాంక్షిస్తున్న 'వికసిత భారత్' లక్ష్యం సంపూర్ణంగా నెరవేరాలి అంటే తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని నితిన్ నబీన్ స్పష్టం చేశారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఒకే పార్టీ అధికారంలో ఉండే 'డబుల్ ఇంజన్ సర్కార్' వస్తేనే తెలంగాణ అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల అసలైన కలలు సాకారం కావాలన్నా, ఒక వికసిత తెలంగాణ నిర్మాణం జరగాలన్నా ప్రజలంతా బీజేపీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరగబోయే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించబోతోందని ఆయన జోస్యం చెప్పారు. కాగా, సాయంత్రం వేళ నితిన్ నబీన్ పార్టీకి చెందిన బీఎల్‌ఓలు, బూత్ కమిటీ అధ్యక్షులు , ముఖ్య కార్యకర్తలతో సమావేశమై రాబోయే ఎన్నికల వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు.

# కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాలు అభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణాభివృద్ధి పథకాల అమలును జాతీయ సదస్సులో కేంద్రానికి వివరించారు. జులై 2న వీబీ జీ రామ్ జీపై తెలంగాణ కేబినెట్ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. వీబీ జీ రామ్ జీ పథకం కొనసాగించాలా లేక ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం ప్రవేశపెట్టాలా అనే దానిపై ఆలోచన చేస్తామన్నారు. వీబీ జీ రామ్ జీ పథకం 60:40 నిధుల విధానంపై తెలంగాణకు తీవ్ర అభ్యంతరాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకం పెడితే కేంద్రం నిధులు ఇవ్వదని..100శాతం ఆర్థిక భారం రాష్ట్రంపై పడుతోందని వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పలు కీలక సమస్యలు, నిధుల విడుదల అంశాలపై వినతిపత్రం సమర్పించారు. 'వికసిత్ గ్రామాలు–2047' అనే గొప్ప ఆశయం నెరవేరాలన్నా, గ్రామీణ ప్రాంతాలు స్వయంసమృద్ధి సాధించాలన్నా రాష్ట్రాలపై కేంద్రం అదనపు ఆర్థిక భారం మోపకూడదని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రతిపాదించిన విబిజి రామ్ పథకంలో ప్రవేశపెడుతున్న కొత్త 60:40 నిధుల విధానంపై తెలంగాణ ప్రభుత్వం తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ నూతన ఆర్థిక సమీకరణ వల్ల రాష్ట్రాలపై ఊహించని రీతిలో భారీ ఆర్థిక భారం పడుతుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ నిబంధనలపై జూలై 2న జరగబోయే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం ఒక తుది నిర్ణయం తీసుకోనుందని వెల్లడించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గతంలో ఉన్నట్లుగానే 100 శాతం వేతనాల విధానాన్ని యథాతథంగా కొనసాగించాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. అలాగే మెటీరియల్ కాంపోనెంట్‌కు సంబంధించి కూడా గతంలో ఉన్న 75 శాతం కేంద్ర వాటాను అలాగే ఉంచాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేంద్ర నిధులు కోల్పోకుండానే, రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిస్థాయిలో కాపాడేలా తమ ప్రభుత్వం ముందడుగు వేస్తుందని స్పష్టం చేశారు.ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రాష్ట్రంలో చేపట్టే గ్రామీణ రోడ్ల నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు ప్రధాన అడ్డంకిగా మారాయని మంత్రి సీతక్క కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్లమల అటవీ ప్రాంతాల్లో అనేక రోడ్డు పనులు పూర్తిగా నిలిచి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం రోడ్లే కాకుండా, అటవీ అనుమతులు సకాలంలో రాకపోవడం వల్ల ఏజెన్సీ ప్రాంతాల్లోని పేదలకు ఇళ్లు, బోర్‌వెల్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు కూడా అర్ధాంతరంగా ఆగిపోయాయని వివరించారు. ఈ క్లియరెన్స్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, రాష్ట్రానికి రావాల్సిన పీఎం ఆవాస్ యోజన గృహాల కేటాయింపులను కేంద్రం వెంటనే విడుదల చేయాలని కోరారు. కేంద్రం నుండి నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యం వల్ల పనులు మందగిస్తున్నాయని, రాష్ట్రంలో అధికారుల తరచూ బదిలీల వల్ల కూడా కేంద్రానికి నివేదికలు సమర్పించడంలో కొంత ఆలస్యం జరిగిందని ఆమె అంగీకరించారు. ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ గ్రామీణాభివృద్ధిలో తెలంగాణ అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోందని మంత్రి సీతక్క గర్వంగా ప్రకటించారు. జల్ సంచార్ విభాగంలో తెలంగాణ రాష్ట్రానికి ఏకంగా 13 జాతీయ అవార్డులు రావడం తమ ప్రభుత్వ సమర్థవంతమైన పనితీరుకు నిదర్శనమన్నారు. అలాగే, దేశవ్యాప్తంగా 100 రోజుల ఉపాధి కల్పనను అమలు చేయడంలో తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని ఆమె ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్రాలపై ఆర్థిక భారాన్ని తగ్గిస్తేనే గ్రామాల అభివృద్ధి మరింత వేగంగా సాధ్యమవుతుందని కేంద్రమంత్రికి వివరించారు. 100 రోజుల ఉపాధి కల్పనలో తెలంగాణ.. దేశంలో రెండో స్థానంలో ఉందని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వద్దనడంతో పీఎం ఆవాస్ గృహాల కేటాయింపులు లేవని.. ఇప్పుడు వెంటనే ఇవ్వాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరుతోందన్నారు. తెలంగాణ నుంచి పన్నుల వాటా తీసుకుంటున్నప్పుడు కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు చేయాలని తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు అటవీ క్లియరెన్స్‌పై వినతిపత్రం అందజేసినట్లు మంత్రి తెలిపారు. కేంద్రం నుంచి నిధుల విడుదలలో కూడా జాప్యం జరుగుతోందన్నారు. తరచూ అధికారుల బదిలీలతో నివేదికల సమర్పణలో ఆలస్యం జరిగిందని అన్నారు.

# ఖమ్మంలో భారీ వర్షాలతో సిఎం ఆశీర్వాద సభ రద్దు

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం హైదరాబాద్ శిల్పకళా వేదికకు మార్చారు. సాయంత్రిం ఈ వేదికలో రైతుభరోసా పంపిణీ సదస్సు నిర్వహించనున్నారు. ఇక్కడి నుంచే ముఖ్యమంత్రి.. రైతుభరోసా నిధులను విడుదల చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలని మంత్రులు, అధికారులను సీఎం ఆదేశించారు. మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాథపురంలో మంగళవారం రైతు ఆశీర్వాద సభ జరగాల్సి ఉంది. ఈ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై.. రైతుభరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. దాదాపు లక్ష మందితో సభ నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుని... అందుకు తగ్గట్టుగా జగన్నాథపురంలో ఏర్పాట్లు చేశారు. అయితే, రెండు రోజులుగా కురుస్తున్న భారీగా వర్షాలకు సభా ప్రాంగణంలో పెద్దఎత్తున వరద నీరు చేరుకుంది.

# ఘనంగా సీషెల్స్ 50వ స్వాతంత్ర్య దినోత్సవం

మొదటిపేజీ తరువాయి

దీంతో ఇరు దేశాల మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతున్న సంకేతాలు స్పష్టం అయ్యాయి. ఈ సందర్భంగా భారత నౌకాదళం స్పందించింది. సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవాల్లో ఐఎన్ఎస్ తార్కష్, ఐఎన్ఎస్ ఇక్షాక్ నౌకలు, భారత నౌకాదళ బ్యాండ్, మార్చింగ్ కంటింజెంట్ పాల్గొన్నాయని తెలిపింది. ఇది భారత్–సీషెల్స్ సముద్ర సహకారానికి ప్రతీకని పేర్కొంది. మరోవైపు, ఈ వేడుకల అనంతరం ప్రధాని మోదీ కూడా ఎక్స్‌లో స్పందించారు. ఈ సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు పాట్రిక్ హెర్మినీ ఆతిథ్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'అస్సాం రెజిమెంట్, భారత నౌకాదళ దళాలు సీషెల్స్ జాతీయ దినోత్సవ పరేడ్‌లో పాల్గొనడం ఇరు దేశాల మధ్య ఉన్న చిరస్థాయి స్నేహానికి మరో నిదర్శనం' అని ప్రధాని పేర్కొన్నారు. కాగా, ప్రధాని మోదీకి సీషెల్స్ అత్యున్నత పురస్కారం 'గార్డియన్ ఆఫ్ ది బ్లూ హొరిజన్' లభించింది. దీనిని ఆ దేశ ప్రధాని ప్యాట్రిక్ హెర్మినీ.. భారత ప్రధానికి అందజేశారు.

# దేశం గర్వించే రాజధాని నగరంగా అమరావతి

మొదటిపేజీ తరువాయి

ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ నగర నిర్మాణంలో కాంట్రాక్టు సంస్థలు కూడా భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాజధాని నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో కాంట్రాక్టు సంస్థలతో సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దేశిత గడువు కంటే ముందే నిర్మాణ పనులు పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం రూ.50,999 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించామని అధికారులు వివరించారు. హౌసింగ్, ట్రంక్ ఇన్ ఫ్రా, ఎల్పీఎస్ ఇన్ ఫ్రా, సహా అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల లాంటి ఐకానిక్ భవనాల నిర్మాణ ప్రాజెక్టులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులు వేగంగా చేసేందుకు అవసరమైన మానవ వనరులు, యంత్రాలు ఇతర సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమైనట్టు మంత్రి నారాయణ సీఎంకు వివరించారు. నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకమూ లేకుండా కొండవీటి వాగు, పాలవాగు ప్రవాహాలు సజావుగా సాగేందుకు వీలుగా వాటిని వెడల్పు చేస్తున్నామని మంత్రి తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం.. భవిష్యత్ నగరంగా నిర్మిస్తు?న్న అమరావతి నిర్మాణంలో పని చేశామన్న బ్రాండ్ ను కాంట్రాక్టర్లు సంపాదించేలా పనులు చేపట్టాలని సూచించారు. కొందరు వ్యక్తులు కావాలని లిటిగెంట్లుగా మారి రాజధాని పనుల్ని అడ్డుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారని.. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలని సీఎం స్పష్టం చేశారు. కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శుల నివాసాలు, రహదారులు, మౌలిక సదుపాయాలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్ల నిర్మాణాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. దేశవ్యాప్తంగా వివిధ పుణ్య క్షేత్రాలు, నదుల నుంచి పవిత్రమైన మట్టి, నీళ్లు తీసుకువచ్చి ఈ ప్రాంతాన్ని పునీతం చేశామని.. గత పాలకులు ఐదేళ్ల పాటు రాజధాని నిర్మాణాన్ని ఆపేశారని సీఎం అన్నారు. గడచిన రెండేళ్లుగా అమరావతి నిర్మాణాన్ని మళ్లీ గాడిలో పెట్టామన్నారు. అత్యుత్తమ నివాసయోగ్య నగరంగా నిర్మాణం చేస్తున్న అమరావతిలో భాగస్వాములం అయ్యామన్న ఆలోచనతో కాంట్రాక్టు సంస్థలు పనిచేయాలని సీఎం సూచించారు. పనులు పూర్తి అయ్యాక రాజధాని నిర్మాణాల ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిస్తామని సీఎం తెలిపారు. నిర్మాణ పనుల వేగంతో పాటు నాణ్యత పై కూడా ఎక్కడా రాజీ లేకుండా చేపట్టాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ భవనాలు ఐకానిక్ నిర్మాణాలుగా ఉండాలని పేర్కొన్నారు. అమరావతికి పేరు తెచ్చేలా ఈ భవనాలను నిర్మించాలన్నారు. రాజధాని నిర్మాణంలో చిన్న ఇబ్బందులు కూడా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎల్ అండ్ టీ, షాపూర్ జీ పల్లోంజి, మెగా ఇంజినీరింగ్, ఎన్సీసీ, బీఎస్ఆర్, కేఎంవీ సహా వేర్వేరు కాంట్రాక్టు సంస్థలు చేపట్టిన పనులకు సంబంధించిన అంశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా సంస్థల ప్రతినిధులకు సీఎం దిశా నిర్దేశం చేశారు.

# పోలవరం పోలీస్ స్టేషన్‌లో నాగలక్ష్మికి ఘన వీడ్కోలు

- జంగారెడ్డిగూడెం బదిలీ సందర్భంగా
ఎస్ఐ పి. అప్పారావు ఆధ్వర్యంలో సన్మానం

**పోలవరం, జూన్ 29 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా పోలవరం మండల పరిధి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న పోలీసు సిబ్బంది నాగలక్ష్మికి స్టేషన్ ఆవరణలో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలవరం సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) పి. అప్పారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నాగలక్ష్మిని పూలదండలు, శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్ఐ అప్పారావు మాట్లాడుతూ.. నాగలక్ష్మి పోలవరం స్టేషన్‌లో అందించిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. విధి నిర్వహణలో ఆమె చూపిన క్రమశిక్షణ, అంకితభావం అభినందనీయమని ప్రశంసించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టబోతున్న జంగారెడ్డిగూడెంలో కూడా అదే విధమైన సమర్థతతో సేవలందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సహచర పోలీసు సిబ్బంది నాగలక్ష్మికి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, జ్ఞాపికను (మెమెంటో) అందజేశారు. అందరూ కలిసి ఆమెకు ఆత్మీయంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# వ్యవసాయ సంస్కృతికి ప్రతీక 'ఏరువాక'.. అన్నదాతలకు జగదీశ్వరి దొర శుభాకాంక్షలు

- భూమాతను పూజించి వ్యవసాయ పనులకు
శ్రీకారం చుట్టడం మన సాంప్రదాయం
- ప్రతి రైతు కుటుంబం ఆనందోత్సాహాలతో విలసిల్లాలి

**పోలవరం, జూన్ 29 (ప్రజా వీక్షణం)**

తెలుగు రాష్ట్రాల్లో తొలకరి జల్లులను, వర్షాకాలాన్ని ఆహ్వానిస్తూ జరుపుకునే తొలి వ్యవసాయ పండుగ ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దొర రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఏరువాక పౌర్ణమి రైతు జీవితంలో అత్యంత పవిత్రమైన పండుగగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ రోజున రైతులు నాగలి పట్టి భూమిని దున్ని వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టడం భారతీయ వ్యవసాయ సంస్కృతికి ప్రతీక అని అన్నారు. కాడెద్దులను అలంకరించి, నాగలి, వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహించడం రైతు సంప్రదాయ వైభవాన్ని చాటుతుందని తెలిపారు. భూమాతకు నైవేద్యాలు సమర్పిస్తూ సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రతి రైతు ప్రార్థిస్తారని చెప్పారు. వ్యవసాయమే దేశానికి వెన్నెముక అని, అన్నదాత సంక్షేమమే సమాజ అభివృద్ధికి పునాది అని జగదీశ్వరి దొర పేర్కొన్నారు. ఈ ఏరువాక పౌర్ణమి ప్రతి రైతు కుటుంబానికి ఆనందం, ఐశ్వర్యం, మంచి పంటలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, అన్నదాతలందరికీ మరోసారి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.





# చింతలపూడి గర్ల్స్ హాస్టల్ హెచ్‌డబ్ల్యూఓ పై సస్పెన్షన్ వేటు!

- రాత్రి వేళ విద్యార్థినిని బయటకు పంపినందుకు కలెక్టర్ కఠిన చర్యలు

**చింతలపూడి, జూన్ 28 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా చింతలపూడిలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ లో ఒక తీవ్రమైన నిర్లక్ష్య ఘటన వెలుగు చూసింది. హాస్టల్‌లో 7వ తరగతి చదువుతున్న బుల్లా అక్షయ అనే విద్యార్థినిని, రాత్రి 8:45 గంటల సమయంలో ఉన్నతాధికారుల అనుమతి లేకుండా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ (హౌస్ కీపింగ్) పి. స్వప్న బయటకు పంపివేయడం తీవ్ర సంచలనం సృష్టించింది. ఘటన వివరాలు ప్రకారం జూన్ 27 రాత్రి, సదరు వార్డెన్ విద్యార్థిని తల్లిదండ్రులకు సమాచారం అందిస్తూ, రాత్రికి రాత్రే వచ్చి తమ పిల్లను తీసుకెళ్లాలని హాస్టల్ సిబ్బంది ద్వారా ఒత్తిడి తెచ్చారు. కంగారుపడిన తల్లిదండ్రులు వెంటనే హాస్టల్‌కు చేరుకోగా, వార్డెన్ ఎటువంటి వివరణ ఇవ్వకుండా రాత్రి వేళ ఆ బాలికను బయటకు పంపించేశారు. ఈ బాధ్యతారాహిత్య ప్రవర్తనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో మరియు వార్తా ఛానళ్లలో వైరల్‌గా మారాయి. కలెక్టర్ ఆదేశాలు ప్రకారం ఈ ఘటనపై ఏలూరు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ వెట్రి సెల్వి కె., ఐ.ఏ.ఎస్. తీవ్రంగా స్పందించారు. రాత్రి వేళ ఒక బాలిక పట్ల ఇంత బాధ్యతారాహిత్యంగా, కఠినంగా ప్రవర్తించడం మరియు నిబంధనలను ఉల్లంఘించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన మరియు విద్యార్థిని పట్ల అసభ్య ప్రవర్తన కారణంగా పి. స్వప్న (హెచ్ డబ్ల్యూ ఓ) ను తక్షణమే అమల్లోకి వచ్చేలా సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతానికి



చింతలపూడి గర్ల్స్ హాస్టల్ పూర్తి అదనపు బాధ్యతలను కె. సునీత (హెచ్ డబ్ల్యూ ఓ, ఏ.ఓ ) కి అప్పగించారు. ఈ ఉత్తర్వులను తక్షణమే అమలు చేసి, నివేదిక సమర్పించాల్సిందిగా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌ను కలెక్టర్ ఆదేశించారు.

# పోలియో వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి..





**దేవరకద్ర జూన్ 29 ప్రజా వీక్షణం**

సమాజంలో పోలియో వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరు కూడా అందులో భాగస్వాములు కావాలని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కోరారు. సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లా డుతూ...భారతదేశంలో పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి 1995లో ప్రారంభించిన ఒక బృహత్తర టీకా కార్యక్రమం అని ఆయన పేర్కొన్నారు. దీని ముఖ్య ఉద్దేశ్యం 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ ఒకే రోజున పోలియో చుక్కలు వేయాలనే లక్ష్యంతో ప్రవేశపెట్టారు అని ఆయన తెలిపారు. ఓరల్ పోలియో వ్యాక్సిన్-వేయడం ద్వారా వ్యాధిని నిర్ములించడం సులభం అవుతుంది. ఈ వ్యాధి చాలా ప్రమాదకరం ఇది పిల్లల నాడీ వ్యవస్థను దెబ్బతీసి, శాశ్వత పక్షవాతానికి గురిచేసే ప్రాణాంతక వ్యాధి. పోలియో వైరస్ ను అడ్డుకోవడం అంటే సామూహిక వ్యాక్సినేషన్ వేయించడం. ఒక్క బిడ్డ కూడా టీకా వేయించుకోకుండా మిగిలి పోకూడదనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా పోలియో బూత్‌లను ఏర్పాటు చేసి, ఇంటింటికీ తిరిగి చుక్కలు వేయడం చేస్తున్న ప్రభుత్వాలు అని పేర్కొన్నారు. ఈ చుక్కల మందును ముఖ్యంగా పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలందరికీ ఈ చుక్కల మందు వేయించాలి. ఈ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమైనది పిల్లలకు జ్వరం, జలుబు లేదా ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ పోలియో చుక్కలు వేయించడం వల్ల ఎలాంటి నష్టం జరగదు అని ఎమ్మెల్యే



అన్నారు. తదుపరి ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు. ఆయన వైద్య అధికారులతో మాట్లాడారు. ప్రజలకు వైద్య సేవలు మరింత అందించేందుకు కృషి చేసిన బాధ్యత ఎంతైనా ఉన్నది అని ఆయన అన్నారు. ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, డి ఐ ఓ శైలజ, డబ్ల్యూ హెచ్ ఓ వంశీ, వైద్యాధికారులు శరత్ చంద్ర, విద్యా, మున్సిపల్ చైర్ పర్సన్ దమంతి గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీల అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు వైద్య సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌబల్యం కోసం దేవరకద్రలో కోర్టు ఏర్పాటు.. ఎమ్మెల్యే జిఎంఆర్






**దేవరకద్ర జూన్ 29 ప్రజా విక్షణం**

ప్రజల సౌబల్యం కోసం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కోర్టును ఏర్పాటు చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, తెలిపారు. సోమవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కోర్టు భవనాన్ని పరిశీలించారు. అక్కడ అన్ని సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కోర్టు భవనము రాలేకపోయిందని తమ ప్రభుత్వం వచ్చాకనే దేవరకద్రకు కోర్టు భవనాన్ని తాను తీసుకొని రావడం జరిగింది అని ఆయన తెలిపారు. వచ్చేనెల 2న దేవరకద్ర కోర్టు భవనాన్ని హై కోర్ట్ జడ్జి ద్వారా అక్కడినుండే ప్రారంభోత్సవం జరిగే విధంగా చర్యలుతీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కోర్టు ఏర్పాటు కావడంతో దేవరకద్ర చిన్నచింతకుంట కౌకుంట్ల మూసాపేట్ మండలాలకు అనుకూలంగా ఉంటుందని చిన్న చిన్న కేసులు కూడా ఇక్కడనే సత్వరం పరిష్కారం అయ్యేవిధంగాచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అతి త్వరలోనే సీఐ కార్యాలయము సబ్ రిజిస్టర్ కార్యాలయం ఫైర్ స్టేషన్ కార్యాలయం ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పాలమూరు జిల్లాలో ఏ విధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయో అదే స్థాయిలో దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కూడా అన్ని కార్యాలయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన చెప్పారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో సంప్రదింపులు చేయడం జరిగిందని అందుకు బ్రహ్మోస్ క్షిపణి తయారీ యూనిట్ కేంద్రం ఏర్పాటు చేసినందుకు కేంద్రమంత్రి స్పందించినట్లు ఆయన తెలిపారు. దీనివలన ఎంతోమందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. అందుకు దీనికి సంబంధించి భూమిని కూడా సర్వేలు చేయడం జరుగుతుందని అలాగే వచ్చే జనవరి వరకు దేవరకలలో వంద పడకల ఆసుపత్రి భవనం పూర్తి




కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. భారతదేశ పటంలో దేవరకద్ర పేరు చిరస్థాయిగా ఉండబోతుందని ఆయన తెలిపారు. అందుకోసము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంటా మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, జిల్లా న్యాయవాదులు మండల పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## - జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులో ఘనంగా ఏరువాక పౌర్ణమి వేడుకలు

## - రైతులతో కలిసి నాగలి పట్టిన ఎమ్మెల్యే





**జీలుగుమిల్లి, జూన్ 29:(ప్రజా వీక్షణం)**

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పోలవరం నియోజకవర్గ శాసన సభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా సోమవారం జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలోని గోలీల దిబ్బలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా నాగలి పట్టి పొలాన్ని దున్నారు. అనంతరం భూమాతకు పూజలు నిర్వహించి, నవధాన్యాలు చల్లి సాగు పనులను సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. నియోజకవర్గ రైతులకు ఏరువాక పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు కుటుంబాల అభ్యున్నతికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వంలో రైతుల ఇబ్బందులు.. కూటమి ప్రభుత్వంలో సంస్కరణలు: గత ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, విద్యుత్‌తో పాటు పంటల సాగుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజకు సరైన మద్దతు ధర లభించేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నట్లు చెప్పారు.అలగే వ్యవసాయాన్ని లాభ సాటి వృత్తిగా మార్చేందుకు ఆధునిక సాంకేతికతను గ్రామీణ స్థాయికి తీసుకెళ్తున్నామని, అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. అంతేకాకుండా రైతులు నాణ్యమైన విత్తనాలను ఉపయోగిస్తూ, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలి. ఈ ఏడాది ప్రకృతి అనుకూలించి సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రతి రైతు ఇంట సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తున్నాను అంటూ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. పోలవరం నియోజకవర్గంలోని ప్రతి రైతు సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సాగునీరు, రహదారులు, వ్యవసాయ మౌలిక వసతులు, మార్కెట్ సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. భూమాతను పూజిస్తూ కొత్త వ్యవసాయ సీజన్‌కు శ్రీకారం చుట్టే ఈ పవిత్రమైన ఏరువాక సంప్రదాయాన్ని ప్రతి రైతు గౌరవంగా కొనసాగించాలని కోరారు. ఈ వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ పొట్ట రామారావు, ఏఎంసీ డైరెక్టర్ గద్దె సుబ్రమణ్యం, సొసైటీ అధ్యక్షులు సరిపల్లి సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, బీజేపీ మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, టీడీపీ సీనియర్ నాయకులు ఉండవల్లి సోమసుందరం, పిన్నమనేని మధు, జనసేన నాయకులు పూనెం మాదిత్య (టీ.నర్సాపురం), కూటమి నాయకులు బండారు అనిల్ కుమార్, సంకుల రామకృష్ణ, రాయి సుబ్బారావు, రూపా సత్యనారాయణ, శాఖమూడి సాయి, పాలచర్ల మహేష్, గారపాటి శ్రీనివాస్, గుడెల్లి లక్ష్మీనారాయణ, నాలి శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ శాఖ ఏడీ బుజ్జిబాబు, ఏవోలు బాలాజీ, పోశా సారావు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, నియోజకవర్గ పరిధిలోని పెద్ద సంఖ్యలో రైతులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.



# మల్లుకుంట పీఏసీఎస్ చైర్మన్ శీలం సాయి వినయ్ ఆధ్వర్యంలో 'సహకార రచ్చబండ'

## - నాగేంద్రబాబు, వేదుళ్ళ వెంకటేశ్వరరావు, తలారి ఆంధ్రబాబు సమక్షంలో రైతులకు అవగాహన సదస్సు!

**మల్లుకుంట, జూన్ 29:(ప్రజా వీక్షణం)**

సహకార వారోత్సవాలను పురస్కరించుకొని ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం మల్లుకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద సోమవారం 'సహకార రచ్చబండ' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ ఆవరణలో సహకార పతాకాన్ని ఆవిష్కరించారు.మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్, ప్రముఖులు వేదుళ్ళ వెంకటేశ్వరరావు, తలారి ఆంధ్రబాబుల సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సంఘంలో కొత్త సభ్యులను చేర్చుకోవడం, రైతులకు కొత్త పంట రుణాల మంజూరు ప్రక్రియపై ఈ సదస్సులో కూలంకషంగా చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కే.కోట బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఆర్.డి. నాగేంద్రబాబు, సూపర్‌వైజర్ టి. రామ్మోహన్ మాట్లాడుతూ.. అర్హులైన రైతులందరూ సహకార సంఘం అందిస్తున్న సేవలను ఉపయోగించుకోవాలని, సకాలంలో పంట రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. సంఘం సీఈఓ కె.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలోని రైతాంగానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ అవగాహన సదస్సులో స్థానిక రైతులు, సొసైటీ పాలకవర్గ సభ్యులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# ఘనంగా సహకార వారోత్సవాలు

## - జెండా ఆవిష్కరించి, అవగాహన సదస్సు నిర్వహించిన చైర్‌పర్సన్ అడపా నాగరాజు

## - పీఏసీఎస్ ఆధ్వర్యంలో 'సహకార రచ్చబండ'.. రైతులకు కొత్త పంట రుణాలు, సభ్యత్వాలపై అవగాహన !

**మధ్యాహ్నపువారి గూడెం:జూన్ 29(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ. నరసాపురం మండల పరిధిలోని మధ్యాహ్నపూవారిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయం నందు సహకార వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం నాడు "సహకార రచ్చబండ" కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార పతాకాన్ని ఆవిష్కరించి, సంఘ రైతులతో కలిసి ప్రత్యేక అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.సంఘ చైర్‌పర్సన్ అడపా నాగరాజు మరియు పర్సన్స్ దాసరి నాని, మధ్యాహ్నపు వేణు ఆధ్వర్యంలో ఈ అవగాహన సదస్సు విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సహకార సంఘాల ద్వారా రైతులకు అందుతున్న సేవలను వివరించారు. అర్హులైన ప్రతి రైతుకు కొత్త పంట రుణాలు అందించడంతో పాటు, గ్రామంలోని మిగిలిన రైతులను కూడా సంఘంలో కొత్త సభ్యులుగా చేర్చుకోవడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. రైతులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ విశేష కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ ఆళ్ళ బాలాజీ, ప్రముఖ నాయకులు దాసరి నరసింహారావు, పీఏసీఎస్ సీఈఓ గణపా భుజాంగరావు మరియు సహకార సంఘ సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో సంఘ రైతులు పాల్గొన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమం స్థానిక రైతాంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.





# పట్టిసీమ వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## - ముద్రగడ పద్మనాభం కోలుకోవాలని

## - జగన్ మళ్లీ సీఎం కావాలని పట్టిసీమలో వైఎస్సార్‌సీపీ ప్రత్యేక పూజలులి

**పోలవరం, జూన్ 29 (ప్రజా వీక్షణం):**

పోలవరం నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పట్టిసీమ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ వీరభద్రస్వామి సమేత భద్రకాళి మాత ఆలయంలో జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో.. మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కాంక్షిస్తూ స్వామివారికి పంచామృతాభిషేకం చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని కోరుతూ నిర్వహించిన ఈ పూజల్లో భాగంగా, వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజాసంక్షేమ పాలన అందించాలని భక్తిశ్రద్ధలతో దేవుడిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఏలూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సుంకర కొండబాబు, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చింతా వెంకటస్వామి, మండల కాపు సంఘం నాయకుడు నామా ప్రకాశం, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ చామకూరి సత్యనారాయణ, ఐటీ విభాగం అధ్యక్షుడు ఇంటి వీరరాజు, పోలవరం మాజీ జెడ్పీటీసీతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# ముంబైలో భారీ వర్షం లోతట్టు ప్రాంతాలు జలమయం

**ముంబయి,జూన్29 (ప్రజా వీక్షణం)**

ముంబై మహానారగాన్ని భారీ వర్షాలుముంచెత్తాయి. ఆదివారం రాత్రి కేవలం నాలుగు గంటల్లోనే 100మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం ప్రభావంతో సబర్బన్ రైలు సర్వీసులకు అంతరాయం కలగడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై నీరు నిలవడంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వీణా నగర్‌లో అత్యధికంగా 160.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు బృహన్ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ వెల్లడించింది. వర్షం కారణంగా అంధేరి ప్రాంతంలోని సబ్‌వే పూర్తిగా నీట మునిగింది.

# ఏలూరు జిల్లా వైసిపి యువజన అధ్యక్షుడు సుంకర కొండబాబుకు ఘన సన్మానం

**పోలవరం, జూన్ 29 (ప్రజా వీక్షణం):**


ఏలూరు జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన సుంకర కొండబాబును పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి. గూటాల గ్రామంలోని ఆయన స్వగృహంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ నేతృత్వంలో పార్టీ నాయకులు కొండబాబును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కొత్త బాధ్యతల్లో సుంకర కొండబాబు విజయవంతంగా సేవలందించాలని, పార్టీ బలోపేతానికి యువతను మరింతగా సమీకరించి కృషి చేయాలని తోట రామకృష్ణ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు ఇంటి వీర్రాజు, తాళ్లపూడి మండల కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ చామకూరి సత్యనారాయణ, చింతా వెంకటస్వామి తదితరులు పాల్గొని కొండబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మానానికి స్పందించిన సుంకర కొండబాబు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.



# రాట్నాలకుంటలో కాట్రుబాలు కుమారుల వేడుకలకు హాజరైన శీలం సాయి వినయ్

**ఏలూరు జిల్లా జూన్ 29 (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా రాట్నాలకుంట గ్రామంలో సోమవారం కాట్రుబాలు కుమారుల శుభకార్య వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు.కార్యక్రమానికి విచ్చేసిన సాయి వినయ్ కి కాట్రుబాలు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి వేడుకల్లో గడిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేసిన ఎమ్మెల్యే

**దేవరకద్ర జూన్ 29 ప్రజా వీక్షణం**

దేవరకద్ర నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారము స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, దేవరకద్ర, మరియు కౌకుంట్ల,మండలాలకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు. లబ్ధిదారులు కూడా త్వరగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకోవాలని ఆయన కోరారు. మహిళల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంజల్ రెడ్డి,రాఘవేంద్ర రెడ్డి, దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు అంజన్ కుమార్ రెడ్డి, సయ్యద్ ఫరూఖ్ అలీ, ఎంపీడీవో శ్రీనివాసరావు, వివిధగ్రామాల సర్పంచులు గ్రామ కమిటీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ కాపు యువసేన అధ్యక్షుడిగా సుంకర కొండబాబు

## - మాజీ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి తనయుడికి కీలక బాధ్యతలు
## - పార్టీ బలోపేతానికి యువ నాయకత్వానికి ప్రాధాన్యత
## - నియామకంపై పార్టీ శ్రేణుల హర్షాతిరేకాలు

**పోలవరం, జూన్ 29 (ప్రజా వీక్షణం):**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా కాపు యువసేన జిల్లా అధ్యక్షుడిగా సుంకర కొండబాబు నియమితు లయ్యారు. పార్టీ అధిష్టానం ఆయనను ఈ కీలక పదవికి ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పోలవరం ఏజెన్సీ టైగర్‌గా పేరుగాంచిన మాజీ ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి తన యుడైన కొండబాబుకు ఈ బాధ్యతలు అప్పగించడంపై జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణుల నుండి విశేష స్పందన లభిస్తోంది. వైఎస్సార్‌సీపీ సిద్ధాం తాలను, ప్రభుత్వ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో కొండబాబు కీలక పాత్ర పోషిస్తారని పార్టీ సీనియర్ నాయకులు అభిప్రాయ పడ్డారు. జిల్లాలోని కాపు యువతను ఐక్యం చేయడంతో పాటు, యువతను పార్టీ వైపు మరింతగా ఆకర్షించడానికి ఈ నియామకం ఎంతగానో దోహ దపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం ఆయన సమర్థ వంతంగా పనిచేస్తారనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సుంకర కొండబాబు నాయకత్వంలో జిల్లాలో కాపు యువ సేన మరింత బలోపేతం అవుతుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న యువతను సమీకరించి, పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయన శాయశక్తులా కృషి చేస్తారు అని వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు తెలిపారు.తనపై నమ్మకంతో ఇంతటి కీలక బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి సుంకర కొండబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



సందర్భంగా జిల్లా నలుమూలల నుండి వచ్చిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. కొండబాబు కొత్త బాధ్యతలను విజయవంతంగా నిర్వహించి, పార్టీ విజయాల్లో భాగస్వామి కావాలని కాంక్షిస్తూ శుభాకాంక్షల వర్షం కురిపించారు.

# మానవత్వం చాటుకున్న దొండపూడి 'హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ '

## - ఒకే కుటుంబంలో ఇద్దరు ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం





**గోపాలపురం, జూన్ 29 (ప్రజా వీక్షణం):**

కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో తాము ఎప్పుడూ ముందే ఉంటామని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ (దొండ పూడి (గ్రూప్) సభ్యులు మరోసారి నిరూపించారు. ప్రమాదాల బారిన పడి, వైద్య ఖర్చులకు సైతం ఇబ్బంది పడుతున్న ఒకే కుటుంబానికి చెందిన తండ్రీకొడుకులను ఆదుకుని తమ ఉదారతను చాటుకున్నారు.స్థానికుల కథనం ప్రకారం.. గోపాలపురం మండలం సాగిపాడు గ్రామానికి చెందిన పేర్ని సూర్యచంద్రం అనే యువకుడు ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడటంతో, కడుపులోకి ఇనుప రాడ్డు దిగిపోయి తీవ్రంగా గాయ పడ్డాడు. మొదటి ఆపరేషన్ పూర్తయిన ప్పటికీ, రెండో శస్త్రచికిత్సకు డబ్బులు లేక ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. దీంతో వారు సాయం కోసం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీని ఆశ్రయించారు. సభ్యులు వెంటనే స్పందించి, వాట్సాప్ ద్వారా డిజిటల్ విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు.ఇదిలా ఉండగా, ఆసుపత్రిలో ఉన్న కొడుకు సూర్యచంద్రాన్ని చూసేందుకు వెళ్తున్న ఆయన తండ్రి కూడా మార్గమధ్యంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు, భుజానికి బలమైన గాయాలయ్యాయి. ఒకేసారి ఇద్దరు ఆసుపత్రి పాలు కావడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక సంక్షోభంలో మునిగిపోయింది. బాధి తుల పరిస్థితిని గమనించిన సొసైటీ సభ్యులు, తాము సేకరించిన విరాళాల నుండి మొత్తం రూ.12,000 ఆర్థిక సాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఇందులో తీవ్రంగా గాయపడిన సూర్యచంద్రానికి రూ.8,000, ఆయన తండ్రి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.4,000 అందజేసి అండగా నిలిచారు. విపత్కర సమయంలో స్పందించి సాయం చేసిన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సభ్యులను గ్రామస్థులు, స్థానిక ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. తమ పిలుపునకు స్పందించి ఆర్థిక సాయం చేసిన ప్రతి ఒక్కరికీ గ్రూప్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం నవతరం పార్టీ కృషి చేస్తుంది

## నవతరం పార్టీ చీరాల నియోజకవర్గ కన్వీనర్ దామర్ల ప్రకాష్ బాబు

**బాపట్ల : జూన్ 29 (ప్రజా వీక్షణం)**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన గత 7 సంవత్సరాలుగా నిలిచిపోయిన అంబేద్కర్ భవన్ నిర్మించాలనే కార్యక్రమంలో భాగంగా సోమవారం 10వ సోమవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో నవతరం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు ఎస్.కె.కరీం మరియు నవతరం పార్టీ చీరాల నియోజకవర్గ కన్వీనర్ దామర్ల ప్రకాష్ బాబు విచ్చేసి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా ప్రకాష్ బాబు మాట్లాడుతూ.....డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ ఒక వ్యక్తి కాదని,ఆయన రాసిన భారత రాజ్యాంగం ద్వారా ఈ రోజు దేశంలో ఎన్నో లక్షల ఉద్యోగాలు పొంది ఐఏఎస్,ఐపీఎస్,రెవెన్యూ,పోలీస్ వంటి ఉద్యోగాల్లో లక్షల మంది కొలువై ఉన్నారని అన్నారు.కర్లపాలెం మండల కేంద్రంలో నిర్మించతలపెట్టిన డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ భవనం నిర్మాణం పూర్తి చేయకుండా గత ఏడు ఏళ్లుగా శిధిలావస్థలో ఉంచడం అత్యంత బాధకరమని అన్నారు.ప్రజలకు ఉపయోగపడే ఈ భవన్ ను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటీ కృష్ణ ప్రసాద్ చిత్తశుద్ధితో నిర్మాణం పూర్తి చేసి డాక్టర్.బీ.ఆర్.అంబేద్కర్ అభిమానుల కలలను సాకారం చేస్తారని భావిస్తున్నానని చెప్పారు.ఈ భవనం గురించి త్వరలో బాపట్ల శాసనసభ్యులు,పార్లమెంట్ సభ్యులను కలిసి వినతి పత్రం ఇస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు బోరుగడ్డ జీవన్,మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ నిట్ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో పది రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి, జూన్ 29 (ప్రజా వీక్షణం)**

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సవాలుతో కూడిన భౌగోళిక పరిస్థితులలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అత్యాధునిక సాధనాలు మరియు పద్ధతులు అనే అంశంపై పది రోజులపాటు నిర్వహించనున్న ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను సోమవారం ప్రారంభించారు. భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సహకారంతో, నిట్ వరంగల్ లోని ఈ,ఐసిటి అకాడమీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా క్లిష్ట భౌగోళిక పరిస్థితుల్లోనూ సుస్థిరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రధాన్యత గురించి తెలియజేశారు.జ్ఞాన మార్పిడి, వృత్తిపరమైన అభివృద్ధి, సహకార పరిశోధనలకు ఈ కార్యక్రమం ఒక వేదికగా నిలుస్తుందని చెప్పారు. ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఆచార్యులు, పరిశోధకుల సామర్థ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ సంస్థ సాధించిన పురోగతి, భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాల గురించి వివరించారు. నిట్ వరంగల్ ఈ, ఐసిటీ అకాడమీ చీఫ్ ఇన్వెస్టిగేటర్, ప్రొఫెసర్ ఎస్.అనురాధ మాట్లాడుతూ అకాడమీ చేపడుతున్న శిక్షణ కార్యక్రమాలు గురించి, ఏపీ నిట్ ఈ,ఐసిటీ అకాడమీ కో ఆర్డినేటర్ డాక్టర్ పులి కిషోర్ మాట్లాడుతూ కార్యక్రమం లక్ష్యాలు, ప్రాధాన్యత గురించి వివరించారు. ఏపీ నిట్ డీన్ ఫ్యాకల్టీ అఫైర్స్ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి మాట్లాడుతూ నీటి అడుగున నిర్మించే బుల్లెట్ రైలు మార్గాలు, కొండచరియలు విరిగిపడటాన్ని ముందస్తుగా పర్యవేక్షించే సాంకేతికత వంటి ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలు గురించి తెలియజేశారు. మౌలిక సదుపాయాల రూపకల్పనలో అత్యాధునిక సాంకేతికత వినియోగం ఎంతో కీలకమని వివరించారు. ఈ ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కు డాక్టర్ పవన్ కుమార్ చమ్లింగ్, డాక్టర్



ప్రత్యూష జయంతి కో ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు, పరిశ్రమల నుంచి పలువురు అధ్యాపకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధిలో ఎపి ముందంజ కితాబునిచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్

**న్యూఢిల్లీ,జూన్29 (ప్రజా వీక్షణం)**

గ్రామీణాభివృద్ధిశాఖకు సంబంధించిన పలు కార్యక్రమాల అమలు అంశంలో ఏపీ పనితీరును కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు. దిల్లీలో నిర్వహించిన రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు, అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీబీ-జీరామ్‌జీ రాష్ట్ర నోటిఫికేషన్ పూర్తి చేసిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉందన్నారు. జూలై 2న తిరుపతి జిల్లా నుంచి వీబీ-జీరామ్‌జీ ప్రారంభోత్సవం చేయనున్నట్లు తెలిపారు. పీఎం గ్రామ సడక్ యోజన నాణ్యతలో దేశంలో అత్యుత్తమ రాష్ట్రాల్లో ఏపీ స్థానం దక్కించుకుందని చెప్పారు. గ్రామీణాభివృద్ధిలో రాష్ట్రాల సమన్వయంతోనే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమన్నారు. పీఎంజీఎస్‌వైలో ఆమోదం పొందిన కొన్ని రహదారి పనులకు త్వరగా కాంట్రాక్టులకు ఇవ్వాలని శివరాజ్‌సింగ్ చౌహాన్ సూచించారు.

# ఘనంగా ఏరువాక పౌర్ణమివేడుకలు..

**దేవరకద్ర జూన్ 29 ప్రజా వీక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం సాయంత్రం ప్రజలు ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రైతులు వారి వారి ఎద్దుల బండ్లను రంగు రంగులతో తీర్చిదిద్దారు. స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద ఏరువాక తాడుకు మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి,నాయకులు రైతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎద్దుల బండ్లను వివిధ వాడలో ఊరేగింపు నిర్వహించారు. తదుపరి ఎద్దుల పండ్లు ఒకే రౌండ్ కు తిరిగి వచ్చి ఏరువాకతాడును తెంపడం జరిగింది. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# కట్టుకున్నభర్తను హత్య చేసిన భార్య.. ఉలిక్కిపడ్డ బస్వాయిపల్లి గ్రామం..

దేవరకద్ర 29 ప్రజావి క్షణం

కట్టుకున్న భర్తను అతి కిరాతకంగా దారుణంగా భార్య కత్తితో నరికి చంపిన సంఘటన దేవరకద్ర మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాలు ఇలా ఉన్నాయి.. దేవరకద్ర మండల పరిధిలోని బస్వాయి పల్లి గ్రామానికి చెందిన నాగేష్ (38) కు 15 ఏళ్ల కింద మల్కాపూర్ గ్రామానికి చెందిన కవితతో వివాహం జరిగింది. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు. సంతోషంగా జీవితం గడుపుతుండగా ఒక్కసారిగా భార్య భర్తను హత్య చేయడంతో గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది. ఆదివారం రాత్రి భర్త నిద్రిస్తుండగా ఇంట్లో ఉన్న కత్తితో ఒక్కసారిగా భార్య దాడికి పాల్పడింది. ఇంట్లో ఒక కుమారుడు కళాశాలకు చేర్పించడంతో హాస్టల్లో ఉండగా.. మరో ఇద్దరు కుమారుల్లో ఒకరు ఆరుబయట నిర్దస్తుండగా చిన్న కుమారుడు ఇంట్లో నిద్రిస్తున్నాడు. నిద్రలో ఉన్న భర్త తనను చంపుతుందని కేకలు వేయగా ఇంట్లో నిద్రిస్తున్న చిన్న కుమారుడు రాము బయటకు వచ్చి చూస్తుండగా తన



కళ్ళముందే తండ్రిని కత్తితో నరకడం చూసి కేకలు వేశాడు. దీంతో చుట్టుపక్కల ఉన్న వారు ఇంటి వద్దకు వచ్చి డోర్ నెట్టగా భార్య కవిత డోర్ తీసింది. అప్పటికే రక్తపు మడుగుల్లో ఉన్న నాగేష్ ను స్థానికులు చికిత్స నిమిత్తం ఆటోలో జిల్లా ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఆసుపత్రి లో పరిస్థితి విషమంగా ఉండడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భర్త హత్య వెనుక భార్య అక్రమ సంబంధం ఉన్నట్లు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.






భార్య కవితను సీఐ రామకృష్ణారెడ్డి అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు సమాచారం. నాగేష్ కు ముగ్గురు సంతానం. భార్య భర్తను హత్య చేయడంతో ఒక్కసారిగా బస్వాయిపల్లి గ్రామము ఉలిక్కిపడింది. నాగేష్ కుటుంబ సభ్యుల రోదన ఇంతఅంతా కాదు కన్నీరులై మున్నీరులయ్యారు. నాగేష్ అన్న రాజప్ప సోమవారము పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.

# దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొండ అంజన్ కుమార్ రెడ్డి నియమకం

దేవరకద్ర జూన్ 29 ప్రజా విక్షణం


దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొండ అంజన్ కుమార్ రెడ్డిని సోమవారం స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నియమించారు. ఆయనకు క్యాంప్ కార్యాలయంలో శాలువాతో ఎమ్మెల్యే సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నూతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండోసారిగా ఎన్నికైనందుకు వారిని కూడా ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.





# టి. నరసాపురం మండల సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి.. రోడ్ల అభివృద్ధిపై హర్షం

## - కలెక్టర్‌కు సామాజిక కార్యకర్తల వినూత్న కృతజ్ఞత.. చిత్రలేఖనం బహూకర






ఏలూరు, జూన్ 29:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా చింతలపూడి టి. నరసాపురం ప్రధాన రహదారిని అభివృద్ధి చేసినందుకు ఏలూరు జిల్లా కలెక్టర్ కే. వెట్రి సెల్వి కి మండల సామాజిక కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఆమెను కలిసి ప్రశంసా పత్రంతో కూడిన చిత్రలేఖనాన్ని (స్కెచ్) బహూకరించారు. అనంతరం టి. నరసాపురం మండలంలో ఎదుర్కొంటున్న పలు ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త యస్.డి. నాసర్ పాషా మాట్లాడుతూ.. మండలంలోని రహదారులు, వైద్య సౌకర్యాల మెరుగుదలకు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. టి. నరసాపురం బంధంచెర్ల రోడ్డు: అంబేద్కర్ సెంటర్ నుండి బంధంచెర్ల వెళ్లే రహదారి సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక చిన్నపాటి వర్షానికే చెరువును తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గండిగూడెం, మక్కినవారిగూడెం, కొరివి రామన్నపాలెం, అప్పలరాజు గూడెం రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, వీటికి తక్షణమే మరమ్మతులు చేపట్టి బి.టి. రోడ్లుగా మార్చాలని కోరారు. టి. నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా స్థానిక హోమియో వైద్యశాల సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైనందున డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించాలని కోరారు. వర్షాకాలంలో టి. నరసాపురం ఎర్ర చెరువు వల్ల గ్రామానికి ముంపు ముప్పు పొంచి ఉందని, అధికారులు ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా జిల్లా వ్యాప్తంగా ధ్వని కాలుష్య నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ సమస్యలపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు పొదిల రామారావు, పింగుల మధు, యస్.డి. జమీల బేగం, పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి వెల్లువెత్తిన వినతులు అర్జీలను స్వీకరించిన పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిధి జూన్ 29 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ ఎం.ఏసుబాబు అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించటంతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించటమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని తెలిపరు. పింఛన్లు 51, ఇంజినీరింగ్ సెక్షన్ 4, పబ్లిక్ హెల్త్ 2, టిడ్కో 1, మెప్మా డిపార్ట్మెంట్ 1 చొప్పున మొత్తం 59 అర్జీలు వచ్చాయని, ఆయా అర్జీలకు రసీదులిచ్చామని చెప్పారు. సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయటంతోపాటు వాటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. పెన్షన్ అర్జీలను ప్రాధాన్యతగా పరిశీలిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ వెంకటరమణ, మున్సిపల్ మేనేజర్ రవి సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్, టిడ్కో, మెప్మా,, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# ఎస్సై ని సన్మానించిన బిజెపి నాయకులు

దేవరకద్ర జూ న్ 29 ప్రజా విక్షణం

దేవరకద్ర మండల కేంద్రానికి నూతనంగా విచ్చేసిన ఎస్సై జి. భాస్కర్ రెడ్డి,ని సోమవారం బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ పాలమూరు జిల్లా కార్యదర్శి సంగాల. రవీందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ కౌకుంట్ల మండల అధ్యక్షులు బడుగుల,రాజేశ్వర్ రెడ్డి కౌకుంట్ల మండల సోషల్ మీడియా ఇంచార్జ్ వడ్ల. శంకర్ కొండన్న మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# పేదల సేవలోనే కాంగ్రెస్: దాచారంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతం

దాచారం (కుక్కునూరు), జూన్ 29: (ప్రజా వీక్షణం)

పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా కుక్కునూరు మండలం దాచారం పంచాయతీలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కోఆర్డినేటర్ బండి విజయభాస్కరరావు ఆధ్వర్యంలో, జంగారెడ్డిగూడెం రామచంద్ర హాస్పిటల్ సహకారంతో ఈ శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో దాచారం మరియు పరిసర గ్రామాల నుండి వందలాది మంది గ్రామస్తులు పాల్గొనగా, వైద్య నిపుణులు వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. బాధితులకు అవసరమైన మందులు, కళ్లద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే, కంటి శుక్లాలు, ఇతర సమస్యలతో శస్త్రచికిత్స అవసరమైన వారిని గుర్తించి, వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, సమాజంలో వెనుకబడిన, పేద ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఆశయమని స్పష్టం చేశారు. భవిష్యత్తులో నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని ఉచిత వైద్య, సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని వారు పేర్కొన్నారు. పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ సేవా కార్యక్రమంలో కుక్కునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జి రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వడ్డే రఘు బాబు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మడకం వీరయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు వర్షా నాగేశ్వరరావు, ఇతర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వైద్య శిబిరాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు గ్రామస్తులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కొయ్యలగూడెం ఎస్సీ పేటలో నరకప్రాయంగా మారిన రహదారి

- రెండు నెలలుగా సాగుతున్న డ్రైనేజీ పనులు..

స్పందించని కాంట్రాక్టర్!



**కొయ్యలగూడెం:జూన్ 29(ప్రజా వీక్షణం)**

స్థానిక ఎస్సీ పేటలో గత రెండు నెలలుగా సాగుతున్న డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రజల పాలిట శాపంగా మారాయి. పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా.. నేటికీ పూర్తి కాకపోవడంతో స్థానికులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారి గుండా నిత్యం వందలాది మంది ప్రజలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వివిధ పనులపై వెళ్లే కూలీలు ప్రయాణిస్తుంటారు. అత్యంత రద్దీగా ఉండే ఈ రోడ్డుపై డ్రైనేజీ పనుల కోసం తవ్వకాలు జరిపి, వాటిని అలాగే వదిలేయడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. రోడ్డంతా బురద మయంగా, గుంతలమయంగా మారి పోవడంతో నిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ సమస్యపై కొయ్యలగూడెం గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ నెంబర్ పూలపల్లి రవికుమార్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ పనుల ఆలస్యం వల్ల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యనిర్వహణాధికారి (ఈవో) తక్షణమే స్పందించి, సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. పనులు ఆలస్యం కావడం వల్ల స్కూల్ పిల్లలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈవో మేడం గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వెంటనే కాంట్రాక్టర్‌ను ఆదేశించి డ్రైనేజీ పనులు పూర్తి చేయించాలి. అలాగే ప్రస్తుతం అధ్వాన్నంగా ఉన్న రోడ్డును పంచాయతీ సిబ్బందితో తక్షణమే శుభ్రం చేయించి, ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అంటూ మాజీ వార్డ్ నెంబర్ పూలపల్లి రవికుమార్ తెలిపారు. అధికారులు స్పందించి ఈ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, రోడ్డును పునరుద్ధరించాలని ఎస్సీ పేట ప్రజలు కోరుతున్నారు.

# నందిగామ బార్ అసోసియేషన్ సమస్యల పరిష్కారానికి కృషి

- కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపికి వినతిపత్రం సమర్పించిన అధ్యక్షుడు షేక్ కరిముల్లా

- సానుకూలంగా స్పందించిన జిల్లా జడ్జి

**నందిగామ, జూన్ 29 (ప్రజా వీక్షణం):**

నందిగామ బార్ అసోసియేషన్‌కు సంబంధించిన పలు కీలక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసోసియేషన్ అధ్యక్షులు, హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు షేక్ కరిముల్లా సోమవారం కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ప్రిన్సిపల్ జిల్లా జడ్జి) జి. గోపిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు నందిగామ కోర్టుల పరిధిలోని పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా షేక్ కరిముల్లా మాట్లాడుతూ.. నందిగామ బార్ అసోసియేషన్‌లో ప్రస్తుతం న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ పనులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. కోర్టు ప్రాంగణంలో మౌలిక వసతుల కల్పనతో పాటు, న్యాయవాదులకు అవసరమైన సౌకర్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరినట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ ప్రతినిధులు వివరించిన సమస్యలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. గోపి ఎంతో ఓపికగా విన్నారు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందిస్తూ.. నందిగామ కోర్టు ప్రాంగణంలో




పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధప్రాతిపదికన, త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి స్పందన పట్ల నందిగామ బార్ అసోసియేషన్ సభ్యులు, హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# పలాసలో పీడీఎస్‌యూ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులు కరపత్రం ఆవిష్కరణ

**ఏలూరు జూన్ 29 (ప్రజా వీక్షణం)**

జూలై 10, 11 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా పలాసలోని టీకేఆర్ కల్యాణ మండపంలో నిర్వహించనున్న పీడీఎస్‌యూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కాకి నాని పిలుపునిచ్చారు. సోమవారం సర్ సి.ఆర్.రెడ్డి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఈ తరగతులకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ.. రెండు రోజుల శిక్షణా తరగతుల్లో దేశంలో నిరుద్యోగం, విద్యా రంగంలో మార్పులు, విద్యార్థి ఉద్యమాల భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో రూ.10,700 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సిహెచ్. సూర్యచంద్ర, టి. ప్రదీప్, ఆర్. మురళి, వి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




# హమాలీల కూలి రేట్లు వెంటనే పెంచాలి: సిఐటియు

**కుక్కునూరు, జూన్ 29:(ప్రజా వీక్షణం)**

ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల సంస్థ హమాలీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, కూలి రేట్లను పెంచాలని సిఐటియు ఏలూరు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం కుక్కునూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద హమాలీలు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ ద్వారా ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ.. పాత వేతన ఒప్పందం గడువు ముగిసినా, కొత్త కూలి రేట్లపై ప్రభుత్వం ఇప్పటివరకు హమాలీ సంఘాలతో సమావేశం నిర్వహించలేదని విమర్శించారు. గతంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇచ్చిన హామీ ప్రకారం హమాలీలందరికీ ఈఎస్ఐ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్‌లో ఉన్న పీఎఫ్ క్లెయిమ్‌లను పరిష్కరించి, కొత్త కార్మికులకు సీపీఎఫ్ నంబర్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పి. వెంకటేశ్వర్లు, హమాలీ మేస్త్రి కారం రమేష్, కార్మికులు తిరుపతయ్య, సురేష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



# దళిత జాతికి చెందిన పేరుపోగు క్రాంతి కుమార్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తుచేయాలి

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 29, (ప్రజా వీక్షణం)**

ఏ.పీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర చైర్మన్ పేరుపోగు వెంకటేశ్వరరావు కుమారుడు క్రాంతి కుమార్ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని కోరుతూ దళిత సేన నాయకులు ఏలూరు కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఏలూరు జిల్లా రెవెన్యూ అధికారి దేవకి దేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ విజయవాడకు చెందిన దళిత జాతికి చెందిన క్రాంతికుమార్ ఆత్మహత్యపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని, ఈ ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు నిర్వహించి అందుకు కారకులైన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం బాదితుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.




# జుజ్జూరులో వైభవంగా ముగిసిన మహా అగ్ని చయన యజ్ఞం

- పాల్గొన్న మాజీ మంత్రి దేవినేని ఉమా

**వీరులపాడు, జూన్ 29 (ప్రజావీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలోని శ్రీ యజ్ఞ దత్తాత్రేయ క్షేత్రంలో లోకక్షేమం కోసం గత 12 రోజులుగా అత్యంత వైభవంగా నిర్వహించిన ప్రథమ సహస్ర సర్వపృష్ఠ మహా అగ్ని చయన యజ్ఞం సోమవారంతో ఘనంగా ముగిసింది. జ్యేష్ఠ శుద్ధ చవితి నాడు ప్రారంభమైన ఈ పవిత్ర క్రతువు జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి వరకు శాస్త్రోక్తంగా సాగింది. యజ్ఞ ముగింపు కార్యక్రమంలో మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమా మహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. జుజ్జూరు గ్రామంలో తరతరాలుగా కొనసాగుతున్న ఈ మహా వైదిక యజ్ఞ సంప్రదాయం భారతీయ సనాతన ధర్మ వైభవానికి సజీవ ప్రతీక అని కొనియాడారు. మద్దూరు వెంకటేశ్వర యాజులు పూర్వీకులు నాటిన ఈ యజ్ఞ సంప్రదాయాన్ని, నేడు యజ్ఞ నారాయణ వాజపేయ యాజులు అదే భక్తిశ్రద్ధలతో ముందుకు తీసుకెళ్లడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రకృతి సమతుల్యత, సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఇలాంటి మహా వైదిక క్రతువులు నిర్వహించడం విశేషమని ఆయన పేర్కొన్నారు. వేదాలు యజ్ఞాలకు అత్యున్నత స్థానాన్ని కల్పించాయని, జుజ్జూరు వేదికగా ఇంతటి పవిత్ర యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేసిన యాజ్ఞికులను, వేద పండితులను మరియు నిర్వాహకులను ఈ సందర్భంగా దేవినేని ఉమా అభినందించారు. ఈ కార్యక్రమంలో



పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి అందజేత

**బాపట్ల : జూన్ 29 (ప్రజా వీక్షణం)**



బాపట్ల పట్టణం రామకృష్ణపురంలోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సమాజ సేవకురాలు బంద్రెడ్డి రజని నోటు పుస్తకాలు, పెన్నులు మరియు స్కెల్ లను అందజేశారు. అదే విధంగా పాఠశాలలో పని చేస్తున్న ఆయాకి చీర,జాకెట్ లను అందజేశారు. ఈ సందర్బంగా రజని మాట్లాడుతూ..... విద్యార్థు లందరూ చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. చిన్నప్పటి నుంచే సేవా గుణం కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్పీహెచ్ఎస్ భీమారం విద్యార్థులకు పీటీ యూనిఫాంల పంపిణీ

- 150 మంది విద్యార్థులకు రూ.60 వేల విలువైన పీటీ యూనిఫాంల అందజేత

- చదువుతో పాటు క్రీడల్లో నూ రాణించాలని ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాస్ సూచన



**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (ప్రజా వీక్షణం న్యూస్)**

హసన్‌పర్తి మండలంలోని జడ్పీహెచ్ఎస్ భీమారం పాఠశాలలో సోమవారం 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అభ్యసిస్తున్న 150 మంది విద్యార్థులకు సుమా రు రూ.60 వేల విలువైన ఫిజికల్ ట్రైనింగ్ (పీటీ) యూనిఫాంలను పంపిణీ చేశారు. దాతల సహకారం తో సమీకరించిన యూనిఫాం లను ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాస్ ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎ. శ్రీనివాస్ మాట్లాడుతూ, పీటీ యూనిఫాం విద్యార్థుల్లో సమైక్యతా భావం, క్రమ శిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. క్రీడా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు ఇది ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు. ప్రతి బుధవారం, శనివారం విద్యా ర్థులందరూ తప్పని సరిగా పీటీ డ్రెస్ ధరించి పాఠశాలకు హాజరు కావాలని సూచించా రు. విద్యార్థులు క్రమం తప్ప కుండా పాఠశాలకు హాజరవు తూ చదువుతో పాటు క్రీడ ల్లోనూ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీధర్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు సంయుక్త దేవి, చేరాలు తిరుపతి, మస్రత్ బేగం, ఆంజనేదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కార్యాలయంలో 'సౌకర్యాల' కరువు

## - తాగునీరు, ఫ్యాన్లు లేక ప్రజలు ఉక్కిరి బిక్కిరి!

**జగ్గయ్యపేట, జూన్ 29 (ప్రజావీక్షణ)**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణం లోని స్థానిక తహశీల్దార్ (ఎమ్మార్వో) కార్యాలయం కనీస సౌకర్యాలు లేక వెలవెలబోతోంది. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ కార్యాలయమే సమస్యల నిలయంగా మారడంతో, వివిధ పనుల నిమిత్తం వచ్చే సామాన్య జనం తీవ్ర నరక యాతన అనుభవిస్తున్నారు. మండుతున్న ఎండలకు తోడు కార్యాలయంలో కనీసం తాగడానికి చుక్క నీరు, తిరగడానికి ఫ్యాన్లు కూడా లేకపోవడంతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ప్రతిరోజూ వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, రెవెన్యూ సంబంధిత పనుల కోసం జగ్గయ్యపేట పరిసర ప్రాంతాల నుండి వృద్ధులు, మహిళలు, రైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ కార్యాలయానికి వస్తుంటారు. అయితే, కార్యాలయంలోని ఫ్యాన్లు పనిచేయక పోవడం, తాగునీటి వసతి కరువవ్వడంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయట ఎండలు దంచికొడుతుంటే, ఆఫీసు లోపల కనీసం ఫ్యాన్ కూడా తిరగడం లేదు. గాలి ఆడక, తాగడానికి చుక్క నీరు లేక వృద్ధులు, మహిళలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనే ఈ పరిస్థితి




ఉండటంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు సేవలు అందించాల్సిన ముఖ్యమైన కార్యాలయంలో తాగునీరు, ఫ్యాన్లు వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించకపోవడంపై స్థానికులు, ప్రజాప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఎమ్మార్వో కార్యాలయంలో మౌలిక వసతులు కల్పించి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'కూటమి' సమన్వయం!

## - జీలుగుమిల్లి మండల జనసేనఅధికారుల సమావేశంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

## - జనసేన సిద్ధాంతాలకు ఆకర్షితులై 12 పంచాయతీల నుంచి 100 కుటుంబాల చేరిక








**పోలవరం, జూన్ 29:(ప్రజా వీక్షణం)**

జనసేన పార్టీ గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం కావాలంటే నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. సోమవారం ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో నిర్వహించిన 'జనసేన నాయకులుఅధికారుల సమన్వయ సమావేశం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**కార్యకర్తలకు తగిన గుర్తింపు:**

పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కీలకమని, గ్రామస్థాయిలో ప్రతి జనసైనికుడికి తగిన గుర్తింపు, గౌరవం లభించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాయకులందరూ పరస్పర అవగాహనతో ముందుకు సాగాలని, ఎక్కడా అసంతృప్తికి తావివ్వకూడదని సూచించారు.

కూటమి హామీల అమలుకు సమన్వయం: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సమర్థవంతంగా అమలు చేయాలన్నదే తమ ధ్యేయమన్నారు. ప్రజా సమస్యలను వెంటనే గుర్తించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి నాయకుడు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

**జనసేనలోకి భారీగా వలసలు :**

జనసేన సిద్ధాంతాలు, ప్రజాసేవ పట్ల ఆకర్షితులై జీలుగుమిల్లి మండలంలోని 12 పంచాయతీల నుంచి సుమారు 100 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. వారందరికీ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. "ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, అభివృద్ధి మరియు సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. రానున్న రోజుల్లో జీలుగుమిల్లి మండలంలో జనసేనను మరింత బలోపేతం చేసి, ప్రతి గ్రామంలో ప్రజలకు చేరువయ్యేలా విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తాం." అని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

**హాజరైన ప్రముఖులు :**

ఈ కార్యక్రమంలో జనసేన ముఖ్య నాయకులు కుంజా రమేష్, బండారు అనిల్, కొప్పుల శ్రీకాంత్, రూపా సత్యనారాయణ, సూరిశెట్టి మహేష్, శేఖముడి సాయి, కర్రి మహేష్, వీరంకి వెంకటేశ్వరరావు, రాయి సుబ్బారావు, శౌంఠి రామకృష్ణ, తొమ్మిదేళ్ల వెంకటరత్నం, ఘంటసాల అచ్యుతరావు, సంకుల రామకృష్ణ, యమా రామకృష్ణ, సిరిబత్తుల స్వామి, కొమరం వెంకటేశ్వరరావు, తొమ్మిదేళ్ళ దుర్గా ప్రసాద్‌లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాగల్లులో వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవాలు, మహా కుంభాభిషేకం!

## - హంపి పీఠాధిపతి శ్రీ విద్యారణ్య భారతీయ స్వామీజీ చేతుల మీదుగా ఘనంగా ముగిసిన వేడుకలు

## - 108 అడుగుల స్వామివారి విగ్రహానికి విశేష కుంభాభిషేకం

## - సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నేత్రపర్వంగా ఉత్సవాలు

**మాగల్లు, జూన్ 29 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం, నందిగామ మండలం మాగల్లు గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవములు మరియు మహా కుంభాభిషేక మహోత్సవాలు సోమవారం (జూన్ 29న) అత్యంత వైభవంగా, ఘనంగా ముగిశాయి. మాగల్లు గ్రామంలో నూతనంగా నిర్మితమైనటువంటి 108 అడుగుల భారీ స్వామివారి విగ్రహానికి హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పూజ్య శ్రీ విద్యారణ్య భారతీయ స్వామీజీ వారి దివ్య హస్తాల మీదుగా మహా కుంభాభిషేకం జరిపించారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు స్వామీజీ ఆధ్వర్యంలో పూర్ణాహుతి, విశేష పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం పౌర్ణమి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయని, అలాగే ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి 108 అడుగుల స్వామివారి విగ్రహానికి రంగుల అలంకరణలు పూర్తి చేసి



పరిపూర్ణమైనటువంటి మహా కుంభాభిషేకం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ ఐదవ సంవత్సరంలో భాగంగా రెండోసారి ఈ మహా కుంభాభిషేకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా ఈ ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరింపజేశాయి. ఏకాదశి నాడు స్వామివారి స్నాపన తిరుమంజనంతో (అభిషేకం) ప్రారంభమైన ఈ వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ ఉదయం విశేష హోమాలను నిర్వహించారు. జూన్ 26న లక్ష్మీ హోమం జూన్ 27న ప్రత్యంగిరా దేవి హోమం జూన్ 28న అష్టముఖ గండభేరుండ బడబానల జ్వాలా లక్ష్మీనరసింహ హోమం జూన్ 29న (సోమవారం) మహా సుదర్శన హోమం అలాగే ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో స్వామివారికి గజవాహన సేవ, గరుడవాహన సేవ మరియు రథోత్సవం వంటి విశేష సేవలను కన్నులపండువగా నిర్వహించారు. 9 జీవనదుల జలాలు, మూలికలతో కుంభాభిషేకం ఈ మహా కుంభాభిషేకం కోసం 9 జీవనదుల పుణ్యజలాలను కలశాలలో నింపి, విశేష ఔషధ గుణాలు కలిగిన కొన్ని రకాల మూలికలను వాటితో జతపరిచారు. శాస్త్రోక్తంగా మూడు రోజుల పాటు ఈ జలాలను కుంభాలలో ఉంచి, ప్రత్యేక పూజలు చేసిన అనంతరం స్వామివారికి కుంభాభిషేకం గావించారు. భక్తులంతా తమ వంతు సహకారాన్ని అందించి, ఈ విశేష కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. భక్తుల 'జై నరసింహ' స్మరణలతో మాగల్లు గ్రామం మారుమోగింది



# శ్రీనివాసపురంలో అనారోగ్యంతో ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులను పరామర్శించిన జెట్టి గురునాథరావు, ఓరుగంటి నాగేంద్ర

**శ్రీనివాసపురం జూన్ 29(ప్రజా వీక్షణం)**

ఇటీవల అనారోగ్యానికి గురైన శ్రీనివాసపురం గ్రామ మాజీ ఉప సర్పంచ్, మండల పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు ప్రత్తిపాటి రాజారావు, మరియు తగరం శ్రీనులను వైఎస్ఆర్సీపీ ముఖ్య నాయకులు పరామర్శించారు. విషయం తెలుసుకున్న మచిలీపట్నం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు, మండల అధ్యక్షులు ఓరుగంటి నాగేంద్ర, మాజీ జెడ్పీటీసీ సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు నేరుగా బాధితుల నివాసాలకు వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పి, పార్టీ పరంగా అండగా ఉంటామని, మెరుగైన వైద్యం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శించిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి కురు రవి, జిల్లా రైతు విభాగ ప్రధాన కార్యదర్శి పోల్నాటి ప్రభాకర్ రావు, జిల్లా బూత్ కార్యదర్శి పోల్నాటి చల్లారావు, శ్రీనివాసపురం గ్రామ అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిర్రా రాజేష్, వైఎస్ఆర్సీపీ గ్రామ కార్యదర్శి జుజ్జవరపు శ్రీను ఉన్నారు. అలాగే మండల సోషల్ మీడియా కార్యదర్శి ధంసెల్లి కృష్ణ, శ్రీనివాసపురం కార్యదర్శి వసంతాటి శివాజీ, తానిగడప రాజశేకర్, గ్రామ బీసీ కార్యదర్శి చల్లగాలీ ఈశ్వర్రావు, గ్రామ ఎగ్జిక్యూటివ్ సభ్యులు పుడుదోలు రామయ్య, బల్లె రాజారావు, తగరం వెంకటేష్, తగరం నాగేంద్ర, పొడుదల రాంబాబు, తగరం సోమరాజుతో పాటు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామాల్లో సీసీటీవీల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ

## - పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేయాలి

## - నూతన సర్పంచులకు సన్మానం శాంతిభద్రతల పరిరక్షణకు సహకారం కోరిన పోలీసులు

## - హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (ప్రజా వీక్షణం న్యూస్)**

హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన లో నూతన ప్రజాప్రతినిధు లు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేయాలని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ కోరారు. మండలంలో ఇటీవల ఎన్ని కైన నూతన సర్పంచులు హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌ను సందర్శించగా, ఇన్‌స్పెక్టర్ ఏ. మహేందర్ వారిని శాలువాల తో సన్మానించి అభినందిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చోరీలు, గొడవలు, ఇతర నేరాలను అరికట్టడం లో సీసీటీవీ కెమెరాలు ఆధునిక ఆయుధాల్లా ఉపయోగపడతాయని తెలిపారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ప్రవేశ ద్వారాలు, పాఠశాలల పరిసరాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాల ని సూచించారు. అలాగే గ్రామాల్లో జూదం, బెల్ట్ షాపులు, గంజాయి వంటి వ్యసనాలను పూర్తిగా నిర్మూ లించేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించా లని విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో హసన్‌పర్తి మండల నూతన సర్పంచులు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# అన్నదాతలకు సీఎం ఏరువాక శుభాకాంక్షలు

**అమరావతి,జూన్29 (ప్రజా వీక్షణం)**

దేశానికి అన్నం పెడుతున్న అన్నదాతలకు సీఎం చంద్రబాబు ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలిపారు. భూమిని, పశుసంపదను పూజించి.. ప్రకృతితో అనుసంధానమయ్యే కార్యక్రమమిదని సీఎం అన్నారు. వ్యవసాయ రంగ బలోపేతానికి కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుంటోందన్నారు. ప్రభుత్వ సూచనలు పాటిస్తూ రైతన్నలు సాగుతో సిరులు పండించాలని కోరారు. అన్నదాతలకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఏరువాక పున్నమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధం చాటి చెప్పేదే ఏరువాక పున్నమి అని పేర్కొన్నారు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

# ప్రజావీక్షణం
దినపత్రిక

GENERAL NEWS

30 మంగళవారం, జూన్ 2026

9

www.prajaveekshanam.in


## ప్రజావాణి అర్జీలు పెండింగ్‌లో ఉండొద్దు

**- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (ప్రజా వీక్షణం న్యూస్)**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఎట్టి పరిస్థి తుల్లోనూ పెండింగ్‌లో ఉంచ కుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశిం చారు. సోమవారం నిర్వహిం చిన ప్రజావాణిలో మొత్తం 281 అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షలో ప్రజా వాణి పోర్టల్‌లోని పెండింగ్ దరఖాస్తులను నిరంతరం పరిశీలించి సత్వరమే పరి ష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం లో జాప్యానికి తావులేకుం డా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధి కారులను ఆదేశించారు.



## తిరుపతిలో ఘనంగా 'సీఏ క్రికెట్ టోర్నమెంట్ 2026' ప్రారంభం

**- ముఖ్య అతిథిగా హాజరైన శాప్ చైర్మన్ రవి నాయుడు**

**తిరుపతి, జూన్ 29:(ప్రజా వీక్షణం)**

నగరంలో 'సీఏ క్రికెట్ టోర్నమెంట్ 2026' పోటీలు సోమవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ ప్రతిష్టాత్మక క్రీడా సంబరానికి ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవి నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేసి, టోర్న మెంట్‌ను అధికారికంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ.. క్రీడలు కేవలం గెలుపోటముల పోటీలకే పరిమితం కావని, అవి ప్రతి ఒక్కరిలో క్రమశిక్షణ, జట్టు భావన (టీమ్ స్పిరిట్), నాయకత్వ లక్షణాలను పెంపొందించే అద్భుతమైన వేదికలని కొనియాడారు. "దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న చార్టర్డ్ అకౌంటెంట్లు తమ బిజీ జీవితంలోనూ క్రీడా స్ఫూర్తిని చాటేందుకు ఇలాంటి టోర్నమెంట్‌ను నిర్వహించడం నిజంగా అభినంద నీయం." అని రవి నాయుడు, శాప్ చైర్మన్ తెలియజేసారు. రాష్ట్రంలో క్రీడారంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ స్పష్టం చేశారు. క్రీడాకారులకు అంత ర్జాతీయ స్థాయి మౌలిక సదు పాయాలు, అవసరమైన ప్రోత్సాహ కాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. యువత క్రీడల్లో రాణించేలా మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొ న్నారు. చివరగా, ఈ టోర్నమెంట్‌లో




పాల్గొంటున్న వివిధ జట్లకు, క్రీడాకారులకు ఆయన ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు. ఆటగా ళ్లంతా క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, ప్రతిభను చాటి విజయాలు సాధిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, సీఏ ప్రతినిధులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి: మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పిలుపు

**జూలై 8న**

**- పోలవరం నియోజకవర్గవ్యాప్తంగా విస్తృతంగా సేవా కార్యక్రమాలులి**

**- మహానేత విగ్రహాలను సిద్ధం చేయాలని పార్టీ శ్రేణులకు ఆదేశం**

**పోలవరం నియోజకవర్గం జూన్ 29(ప్రజా వీక్షణం)**



దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను జూలై 08వ తేదీ (బుధవారం) పోలవరం నియోజక వర్గవ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు విలేకరులతో మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానుల కోసం పలు కీలక సూచనలు చేశారు: పోలవరం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, మండల కేంద్రాలు మరియు పట్టణాల పరిధిలో ఉన్న వైఎస్సార్ విగ్రహాలను ముందుగానే శుభ్రపరిచి, రంగులు వేయించి సర్వాంగ సుందరంగా అలంకరించాలని మాజీ ఎమ్మెల్యే ఆదేశించారు. జూలై 8వ తేదీ ఉదయాన్నే పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించాలన్నారు. వైఎస్సార్ ఆశయ సాధనలో భాగంగా నియోజకవర్గవ్యాప్తంగా పేదలకు అన్నదానం, వస్త్రదానం, ఆసుపత్రుల్లో రోగులకు పండ్ల పంపిణీ మరియు రక్తదాన శిబిరాలు వంటి విస్తృత స్థాయి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు మాజీ ఎమ్మెల్యే ప్రకటించారు. అలాగే వైఎస్సార్ ప్రజల హృదయాల్లో సంక్షేమ రథసారథిగా నిలిచిపోయారని, ఆయన 77వ జయంతి వేడుకలను ప్రతి ఒక్కరూ ఒక పండుగలా నిర్వహించి విజయవంతం చేయాలని తెల్లం బాలరాజు పిలుపునిచ్చారు.

# ఏలూరులో అట్టహాసంగా ఏరువాక పౌర్ణమి

**- రైతే రాజుగా మార్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం**

**- సాంప్రదాయబద్ధంగా సాగు పనులు ప్రారంభించిన కలెక్టర్ వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి**

**- యూరియా నిల్వలు పుష్కలం.. రైతులు ఆందోళన చెందవద్దు**







**ఏలూరు, జూన్ 29 (ప్రజా వీక్షణం)**

'రైతే రాజు' అనే మాటను అక్షరసత్యం చేస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి స్పష్టం చేశారు. అన్నదాతల శ్రేయస్సే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అనేక పథకాలను, కార్య క్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని వారు వివరించారు. ఆదివారం స్థానిక చొదిమెళ్ళలో అన్నదాతల పండుగైన 'ఏరువాక పౌర్ణమి' వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, మేయర్ షేక్ నూర్జహాన్, బీజేపీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్‌కిషోర్ తదితరులు హాజరయ్యారు. తొలుత వ్యవసాయ పనిముట్లైన పలుగు, పారా, నాగలి వంటి వాటికి ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాచీన పద్ధతిలో ఎడ్లకు నాగలి కట్టి దుక్కి దున్నే కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. అదేవిధంగా అధునాతన విధానంలో ట్రాక్టర్ల ద్వారా కూడా దుక్కి దున్ని సాగు పనులను ఉత్సాహంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికపై కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ.. రైతే దేశానికి వెన్నెముక అని, దాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం అన్నదాతల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. గడిచిన రెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయలతో వివిధ రైతు సంక్షేమ పథకాలను అమలు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత ఎల్‌నినో ఎఫెక్ట్ నేపథ్యంలో, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటిస్తూ తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. జిల్లాలో యూరియా కొరత లేదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ.. అన్నదాతల పట్ల కూటమి ప్రభుత్వానికి మొదటి నుండి ప్రత్యేక నిబద్ధత ఉందని, ఆ విషయాన్ని ఇప్పటికే అనేక పర్యాయాలు నిరూపించుకున్నామని చెప్పారు. గత రెండేళ్లుగా రైతులను ప్రోత్సహిస్తూ చేపట్టిన చర్యలను వివరించిన ఆయన, నేటికీ ఏరువాక పౌర్ణమి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ శాస్త్రీయంగా దుక్కి దున్నే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.

## జంగారెడ్డిగూడెం: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు.. డ్రైవర్ పరార్!

**జంగారెడ్డిగూడెం, జూన్ 29:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా మండల పరిధిలోని మైసన్నగూడెం సమీపంలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జంగారెడ్డిగూడెం నుండి మోటార్ సైకిల్‌పై వెలుతురు వారి గూడెం గ్రామానికి వెళ్తున్న ముగ్గురు వ్యక్తులను, ఎదురుగా అతివేగంగా వస్తూ నియంత్రణ కోల్పోయిన నారాయణ స్కూల్‌కు చెందిన టాటా మ్యాజిక్ వ్యాన్ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోటార్ సైకిల్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్కూల్ వ్యాన్ డ్రైవర్ వాహనాన్ని వదిలేసి అక్కడి నుండి పరారయ్యాడు. స్థానికులు వెంటనే స్పందించి, తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెంలోని సాయి స్ఫూర్తి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం వారికి అత్యవసర వైద్య సేవలు అందుతున్నాయి. స్కూల్ వాహనాల డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి, సమగ్ర విచారణ జరపాలని, పరారైన డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.





## తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల వెల్కమ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆత్రం సుగుణక్క..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 29 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నూతనంగా ప్రవేశం పొందిన విద్యార్థినులకు వెల్కమ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క హాజరయ్యారు. అనంతరం 202526 విద్యా సంవత్సరంలో 5, 6, 7, 8 తరగతుల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు మెమొంటోలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ, విద్యార్థినులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, విద్యతోనే జీవితంలో విజయాలు సాధించవచ్చని అన్నారు. ప్రతిభను ఎప్పటికప్పుడు ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోందని సుగుణక్క తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జీడబ్ల్యూఎంసీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి. వెంకన్న

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (ప్రజా వీక్షణం న్యూస్)**

ఇటీవల గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) కమిషనర్ గా నియమితులైన టి. వెంక న్న సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు నగరానికి చేరుకున్న కమిషనర్‌కు జీడబ్ల్యూఎంసీ ఉన్నతాధికా రులు మడికొండ గ్రాండ్ ఎంట్రన్స్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం కమిషనర్ టి. వెంకన్న శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకు లు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక ఆశీర్వచనా లు అందించి, అమ్మవారి తీర్థ ప్రసాదం, శేషవస్త్రాలను సమర్పించారు. తదనంతరం హనుమకొండలోని ఐడీఓసీ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకం గా కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భం గా జిల్లా అభివృద్ధి, నగర పారిశుద్ధ్యం, మౌలిక సదుపా యాల మెరుగుదల, ప్రజలకు సమర్థవంతమైన పౌర సేవల అందింపుపై చర్చించారు. కొత్త కమిషనర్ బాధ్యతల స్వీకరణ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభా కాంక్షలు తెలియజేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# విపత్తు నిర్వహణలో సమర్ధతకు అత్యాధునిక రెస్క్యూ పరికరాలు

- రూ.96 లక్షలతో కొనుగోలు చేసిన 59 రకాల రెస్క్యూ పరికరాల పరిశీలన
- జీడబ్ల్యూఎంసీ, అగ్నిమాపక శాఖ, 4వ బెటాలియన్‌కు పంపిణీ
- ఆపదమిత్ర వాలంటీర్లకు విపత్తు నిర్వహణ కిట్ల అందజేత







ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (ప్రజా వీక్షణం న్యూస్)


విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు అత్యాధునిక రెస్క్యూ పరి కరాలను సమర్థవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు.జిల్లా కొనుగోలు కమిటీ ఆధ్వ ర్యంలో టెండర్ ప్రక్రియ ద్వారా రూ.96 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన 59 రకాల రెస్క్యూ పరికరా లు, లైఫ్ సేవింగ్ ఇన్‌స్ట్రు మెంట్లను సోమవారం మామునూర్‌లోని 4వ బెటాలియన్ కార్యాలయం లో కలెక్టర్ పరిశీలించారు. పరికరాల నాణ్యత, ప్రమా ణాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ధ్రువీకరణ అనంతరం సంబంధిత శాఖలకు అప్పగించాలని సూచించా రు. కొనుగోలు చేసిన పరిక రాల్లో బోట్లు, లైఫ్ సేవింగ్ కిట్లు, రెస్క్యూ సామగ్రి, రక్షణ పరికరాలు తదితరాలు ఉన్నాయి. అనంతరం వాటిని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ), అగ్నిమాప క శాఖ, 4వ బెటాలియన్‌కు పంపిణీ చేశారు. అలాగే ఎన్‌డీఎంఏ శిక్షణ పొందిన ఆపదమిత్ర వాలంటీర్లకు ప్రత్యేక విపత్తు నిర్వహణ కిట్లను అందజేశారు. ఫోర్త్ బెటాలియన్ వద్ద జిల్లా కలెక్టర్‌కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, 4వ బెటాలియన్ కమాండెం ట్ శివప్రసాద్ రెడ్డి, డీఎస్పీలు వీరన్న, రాజేందర్, ఎస్‌డీ ఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ రవి, జిల్లా అగ్నిమాపక అధికారి సుదర్శన్ రెడ్డి, జిల్లా పరిశ్రమ ల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను ప్రారంభానికి సిద్ధం చేయండి

- జిల్లా కలెక్టర్ కుడా వైస్ చైర్మన్ చాహత్ బాజ్‌పాయి
- అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్
- భద్రకాళి బండ్ నిర్వహణ పనులపై ప్రత్యేక దృష్టి.. నాణ్యతలో రాజీ పడొద్దని అధికారులకు ఆదేశం







ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 29 (ప్రజా వీక్షణం న్యూస్)

కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను అన్ని విధాలుగా ప్రారంభానికి సిద్ధం చేయాల ని జిల్లా కలెక్టర్, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) వైస్ చైర్మన్, చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకతీయ మ్యూ జికల్ గార్డెన్‌లో కొనసాగుతు న్న పున రుద్ధరణ, సుందరీక రణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భం గా అధికారులు మాట్లాడు తూ, సివిల్ పనులు దాదాపు పూర్తయ్యాయని, ఫౌంటెన్లు, సుందరీకరణ, ల్యాండ్ స్కేపిం గ్ తదితర తుది పనులు కూడా పూర్తి దశకు చేరుకు న్నాయని వివరించారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసి, గార్డెన్‌ను ప్రారం భానికి సిద్ధంగా ఉంచాలని కుడా వైస్ చైర్మన్ సూచించా రు. అనంతరం భద్రకాళి బండ్‌లో కొనసాగుతున్న నిర్వహణ పనులను పరి శీలించిన చాహత్ బాజ్ పాయి, పారిశుద్ధ్యం, గార్డెనిం గ్, స్వీపింగ్, క్లీనింగ్ వంటి నిర్వహణ కార్యక్రమాలను నిరంతరం సమర్థవంతంగా చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా పరిశుభ్రమైన, ఆహ్లాద కరమైన వాతా వరణాన్ని కల్పించాలని సూచించారు. నిర్వహణ పనుల్లో నాణ్యత కు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి నిర్లక్ష్యా నికి తావు లేకుండా నిరంతర పర్య వేక్షణతో పనులు కొన సాగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ పరిశీలనలో కుడా అధికారు లు, సీపీవో అజయ్ రెడ్డి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్వాక్రా, స్వయంసహాయక సంఘాల సమస్యలు, మెప్మా ఆడిట్ల పారదర్శకతపై సమగ్ర సమీక్ష సంస్కరణలు చేపట్టాలి

- కమిషనర్ ఏసుబాబుకు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు

తాడేపల్లిగూడెం ప్రతినిధి జూన్ 29 (ప్రజా వీక్షణం)



ఆంధ్రప్రదేశ్‌లో డ్వాక్రా, స్వయం సహాయక సంఘాల సమస్యలు, సాధికారత సెర్ప్ మెప్మా ఆడిట్ల పారదర్శకతపై సమగ్ర సమీక్ష సంస్కరణలు చేపట్టాలని కోరుతూ బిజెపి తాడేపల్లిగూడెం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు చిట్యాల రాంబాబు, కావ్యరెడ్డి స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏసుబాబుకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జనతా వారధి కార్యక్రమం ద్వారా మహిళలను, డ్వాక్రా సంఘాలను కలుస్తున్నపుడు కొన్ని సమస్యలు తమదృష్టికి వచ్చాయని తెలిపారు. డ్వాక్రా సంఘాల బలమైన పొదుపు క్రమంగా తగ్గిపోతూ, రుణాల పంపిణీ కేంద్రాలుగా మారుతున్నాయని, స్వయం ఉపాధి, ఆదాయ సృష్టి కోసం ఇవ్వాల్సిన రుణాలు చాలా వరకు వైద్య ఖర్చులు, విద్య ఖర్చులు ,పెళ్లిళ్ల ,పాత అప్పుల చెల్లింపులు వంటి వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తున్నారని, దీని మూలంగా బ్యాంకులు, మైక్రో ఫైనాన్స్ సంస్థలు, ప్రైవేట్ అప్పులు కలిసి మహిళలను అప్పుల ఊబి లోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో రుణ మంజూరులో ఆలస్యం, అనవసర పత్రాలు, బలవంతపు భీమాలు, అదనపు డిపాజిట్లపై ఫిర్యాదులు వినిపిస్తున్నాయని, పొదుపులు, వడ్డీలు, అంతర్గత రుణాల లెక్కలపై సభ్యులకు పూర్తి అవగాహన లేకపోవడం వల్ల అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు. వీటిపై సమగ్ర సమీక్ష సంస్కరణలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

# సర్ ప్రోగ్రామ్ పై రాజకీయ పార్టీల బిఎలఏలతో సమావేశమైన అధికారులు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, జూన్ 29 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై సోమవారం అన్ని రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, ఆర్డీవో సూర్యారావు సంయుక్తంగా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రోగ్రామ్ ఓటర్ల జాబితా సవరణకు చాలా కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో నమోదయ్యేలా బిఎల్ఏలు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు, తప్పుల సవరణ వంటివి పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. ఆర్డీవో సూర్యరావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల సహకారంతో పారదర్శకంగా ఓటర్ల జాబితా సవరణ జరగాలని చెప్పారు. బిఎల్ఏలు ఇంటింటి సర్వే చేస్తున్నారని, ప్రజలు వారికి పూర్తి సహకారం అందించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రధాన రాజకీయ పార్టీల బిఎల్ఏలు, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు మేనేజర్, ఎలక్షన్ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.






# లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షురాలు గా డా. కొత్తపల్లి అనిత

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జూన్ 29 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ కొత్తపేట 320జి లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షురాలు గా లయన్ డా. కొత్తపల్లి అనిత ఎమ్ జె ఎఫ్ ప్రధాన కార్యదర్శిగా లయన్ సాయి కిరణ్ గౌడ్, కోశాదికారి లయన్ రతన్ గైన్,కాగజ్ నగర్ కొత్తపేట 320జి 18వ ఇన్స్టలేషన్ 28.6.2026 సాయంత్రం 6 గంటలకు జరిగింది పాస్ట్ డిస్ట్ గవర్నర్ లయన్ నారాయణ రెడ్డి ఎంజిఎఫ్ ప్రోగ్రాం చైర్ పర్సన్ డా. కొత్తపల్లి శ్రీనివాస్, రీజియన్ ఛైర్మెన్ లయన్ బాపు రెడ్డి,జోనల్ చైర్ పర్సన్ లయన్ పోతురాజుల లక్ష్మణ్ గార్ల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం లయన్ డా. కొత్తపల్లి అనిత ఎమ్ జె ఎఫ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని శ్రీ కొత్తపెల్లి వెంకటలక్ష్మి చంద్రయ్య మనవరాలు సర్వీస్ సొసైటీ సహకారంతో బెల్లంపల్లి ఐ హాస్పిటల్ నందు ఇప్పటివరకు పదివేల పై చూపు కంటి ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించామని ఉచిత అంబులెన్స్ ఉచిత ఫ్రీజర్ బాక్స్ మరిన్ని సేవ కార్యక్రమాలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో లయన్ పెద్దపల్లి కిషన్ రావు,లయన్ సునీల్ రెడ్డి , లయన్ చిలువేరు సుధాకర్, లయన్ అరుణ్ కుమార్ లోయ ఎమ్ జె ఎఫ్,లయన్ పాలెపు నగేష్ , లయన్ డా తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.







# కూటమి కృషితో సీమకు మహర్దశ

జగన్ హయాంలో రక్తపుటేరులు పారించారు

ఏపీ మంత్రి బీసీ జనార్దనరెడ్డి వ్యాఖ్య

అమరావతి,జూన్29 (ప్రజా వీక్షణం)

కూటమి ప్రభుత్వంలో రాయలసీమ అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ఏపీ మంత్రి బీసీ జనార్దనరెడ్డి వ్యాఖ్యానించారు. అభివృద్ధికి చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారని పునరుద్ఘాటించారు. ప్రతిపక్ష హోదా దక్కని వాళ్లు కూడా సిగ్గు, శరం లేకుండా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రప్పా, రప్పా అంటే పారిశ్రామికవేత్తలు వస్తారా...? అని మంత్రి ప్రశ్నించారు. గతంలో ఉన్న పరిశ్రమలను సైతం రాష్ట్రం నుంచి తరిమికొట్టారని ఆగ్రహించారు.ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్దనరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో రాయలసీమలో రక్తపుటేరులు పారించారని ధ్వజమెత్తారు. సోమవారం అమరావతి వేదికగా మంత్రి జనార్దనరెడ్డి మీడియాతో మాట్లాడారు. నేడు కూటమి ప్రభుత్వంలో ఎన్నో పరిశ్రమలు రాయలసీమకు వస్తున్నాయని వివరించారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గొడ్డలి పార్టీకి డిపాజిట్‌లు కూడా రావని మంత్రి బీసీ జనార్దనరెడ్డి విమర్శించారు.



# అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెట్ల ఆధిపత్యం

భువనేశ్వర్‌లోని కలింగ స్టేడియంలో జరిగిన 65వ నేషనల్ ఇంటర్ స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026లో రిలయన్స్ ఫౌండేషన్ స్పోర్ట్స్ అథ్లెట్లు అద్భుత ప్రదర్శన చేసి అవార్డులను కొల్లగొట్టారు. లాంగ్ జంపర్లు అన్సీ సోజన్, ఎం. శ్రీశంకర్ మురళి ఉత్తమ మహిళా, ఉత్తమ పురుష అథ్లెట్లుగా ఎంపికయ్యారు. ఈ విజయాలు భారతీయ అథ్లెటిక్స్‌కు కొత్త ఊపిరి పోసినట్లయ్యాయి.అన్సీ సోజన్ మహిళల లాంగ్ జంప్‌లో 6.88 మీటర్ల దూకుడుతో లెజెండరీ అంజు బాబీ జార్జ్ 22 ఏళ్ల నుంచి ఉన్న జాతీయ రికార్డును (6.83 మీ.) బ్రేక్ చేశారు. ఇది ఆసియా గేమ్స్ క్వాలిఫికేషన్ మార్క్‌ను కూడా మించింది. అన్సీ తన ప్రదర్శన తర్వాత మాట్లాడుతూ, "రిలయన్స్ ఫౌండేషన్ స్పోర్ట్స్ నాకు అంతర్జాతీయ పోటీల అనుభవం, న్యూట్రిషన్, స్పోర్టింగ్ గూడ్స్ అందించింది. వైఫల్యాలు లేదా గాయాల సమయంలో కూడా వారు సపోర్టు ఇస్తారు" అని చెప్పారు. శ్రీశంకర్ మురళి పురుషుల లాంగ్ జంప్‌లో 8.38 మీటర్ల దూకుడుతో ఆసియా గేమ్స్ క్వాలిఫికేషన్ స్టాండర్డ్ సాధించి బంగారు పతకం సాధించాడు. ఇది భారత అథ్లెటిక్స్ చరిత్రలో ముఖ్యమైన మైలురాయి. రిలయన్స్ ఫౌండేషన్ ఇన్‌స్టాగ్రామ్, ఇతర సోషల్ మీడియా అప్‌డేట్ల ప్రకారం, ఈ ఇద్దరూ ఉత్తమ అథ్లెట్లుగా ఎంపికై రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెట్ల ఆధిపత్యాన్ని సూచించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెట్లు అనేక రికార్డులు, పతకాలు సాధించారు. అనిమేష్ కుజూర్ 100మీ, 200మీలలో బంగారు పతకాలు గెలిచి స్ప్రింట్ డబుల్ సాధించారు.

## భూకంప బాధితుల కోసం నేమార్ భారీ విరాళం

బ్రెజిల్ ఫుట్‌బాల్ సంచలనం నేమార్ వెనిజులాలో సంభవించిన అత్యవసర రెస్క్యూ, మానవతా సహాయక చర్యల కోసం ఏకంగా 2,50,000 యూఎస్ డాలర్ల భారీ విరాళం ఇచ్చాడు. ఈ నిధులను భూకంప బాధితులకు తక్షణమే అవసరమైన ఫుడ్, తాగునీరు, మెడికల్ సప్లైస్, తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటు చేయడానికి ఉపయోగించనున్నారు. "నా హృదయం వెనిజులా ప్రజల కోసమే తపిస్తోంది" అని నేమార్ ఎమోషనల్ అయ్యాడు. తన వంతుగా ఇచ్చిన ఈ సాయం దారుణంగా దెబ్బతిన్న ఎన్నో కుటుంబాలకు ధైర్యాన్ని, ఉపశమనాన్ని ఇస్తుందని ఆశిస్తున్నట్లు నేమార్ చెప్పాడు.



వెనిజులా నేషనల్ అసెంబ్లీ ప్రెసిడెంట్ జార్జ్ రోడ్రిగ్జ్ అక్కడ జరిగిన నష్టాన్ని వివరించాడు. బుధవారం సంభవించిన భయంకరమైన ట్విన్ భూకంపాల (రెండు భారీ భూకంపాలు) వల్ల కనీసం 1,430 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ విపత్తులో 3,238 మందికి పైగా తీవ్రంగా గాయపడగా, ఇళ్లు కోల్పోవడం వల్ల 3,142 కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. రిక్టర్ స్కేలుపై 7.2, 7.5 తీవ్రతతో వచ్చిన ఈ భూకంపాల తర్వాత కూడా వందలాది ఆఫ్టర్ షాక్స్ వస్తుండటంతో రెస్క్యూ టీమ్స్ ప్రాణాలతో ఉన్న వారిని కాపాడటానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. భారీ మిషనరీ కొరత వల్ల సహాయక చర్యలు కాస్త స్లోగా సాగుతున్నాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో బ్రెజిల్ ఫ్యాన్స్ కు ఒక అదిరిపోయే స్పోర్ట్స్ అప్‌డేట్ అందింది. గాయం నుంచి కోలుకుంటున్న నేమార్ ప్రెజెంట్ పూర్తి ఫిట్‌నెస్ సాధించాడని, జపాన్‌తో జరగబోయే ఫిఫా క్లబ్ వరల్డ్ కప్ రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్ లో ఎక్కువ సమయం ఆడేందుకు రెడీ అయ్యాడని బ్రెజిల్ హెడ్ కోచ్ కార్లో అన్సెలొట్టి హింట్ ఇచ్చాడు. లాస్ట్ వీక్‌తో పోలిస్తే 34 ఏళ్ల నేమార్ ఫిట్‌నెస్ లెవెల్స్ అద్భుతంగా మెరుగయ్యాయని కోచ్ చెప్పాడు. వరల్డ్ కప్ ఫస్ట్ రెండు మ్యాచులకు దూరమైన నేమార్, స్కాట్లాండ్‌పై బ్రెజిల్ 3-0 తో సాధించిన విక్టరీలో లాస్ట్ 15 నిమిషాలు మాత్రమే సబ్‌స్టిట్యూట్ గా గ్రౌండ్ లోకి వచ్చాడు. ఇప్పుడు తను ఎక్కువ సేపు ఆడేందుకు వీలుగా రికవర్ అయ్యాడని కోచ్ క్లారిటీ ఇచ్చాడు. గ్రూప్-జ లో టాప్ పొజిషన్ లో నిలవడం ద్వారా బ్రెజిల్ టీమ్ వరల్డ్ కప్ హిస్టరీలోనే ఒక అరుదైన రికార్డును కంటిన్యూ చేసింది.

## ఉత్కంఠ పోరులో కెనడా రికార్డు విజయం



ఫిఫా ప్రపంచకప్ 2026 నాకౌట్ పోరులో కెనడా చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లో కెనడా 1-0 గోల్స్ తేడాతో సౌతాఫ్రికాను ఓడించి, ప్రపంచకప్‌లో మొట్టమొదటిసారిగా 'రౌండ్ ఆఫ్ 16'లోకి దూసుకెళ్లింది. మ్యాచ్ చివరి నిమిషంలో కెనడా మిడ్‌ఫీల్డర్ స్టీఫెన్ యూస్టాకియో కొట్టిన గోల్ ఆ జట్టుకు చారిత్రాత్మక విజయాన్ని అందించింది. మ్యాచ్ ప్రారంభం నుంచే ఇరు జట్లు గోల్ కోసం హోరాహోరీగా తలపడ్డాయి. తొలి అర్ధభాగంలో సౌతాఫ్రికా జట్టు అటాకింగ్ గేమ్ ఆడుతూ కెనడా డిఫెన్స్‌ను పరీక్షించింది. అయితే, ఫైనల్ పాస్‌లు సరిగ్గా అందకపోవడంతో వారు గోల్ చేసే సువర్ణ అవకాశాలను చేజార్చుకున్నారు. మరోవైపు ఫస్ట్ హాఫ్ ముగిసే సమయానికి కెనడాకు వరుసగా రెండు గోల్స్ చేసే అవకాశాలు వచ్చాయి. కానీ, సౌతాఫ్రికా గోల్‌కీపర్ రోన్వెన్ విలియమ్స్ అద్భుతంగా సేవ్ చేశాడు. రెండో అర్ధభాగంలో కెనడా ఆటపై పూర్తి నియంత్రణ సాధించింది. మ్యాచ్ 75వ నిమిషంలో కెనడా స్టార్ ప్లేయర్ అల్ఫోన్సో డేవిస్ మైదానంలోకి అడుగుపెట్టడంతో జట్టులో సరికొత్త ఉత్సాహం వచ్చింది. డేవిస్ రాకతో కెనడా అటాకింగ్ వేగవంతం చేసింది. మ్యాచ్ డ్రాగా ముగిసి ఎక్స్‌ట్రా టైమ్‌కు వెళ్తుందని అభిమానులు భావిస్తున్న తరుణంలో, 92వ నిమిషంలో నాటకీయ పరిణామం చోటుచేసుకుంది. సౌతాఫ్రికా డిఫెండర్లు బంతిని క్లియర్ చేయడంలో చేసిన చిన్న పొరపాటును యూస్టాకియో అద్భుతంగా వాడుకున్నాడు. బాక్స్ అంచున తనకు దొరికిన బౌన్సింగ్ బాల్‌ను గోల్ పోస్ట్ లెఫ్ట్ కార్నర్‌లోకి పంపాడు. సౌతాఫ్రికా కీపర్ ఎంత ప్రయత్నించినా ఆ బంతిని ఆపలేకపోయాడు. ఈ ఏకైక గోల్‌తో కెనడా విజయం ఖరారైంది. మరోవైపు, ఈ ఓటమితో దక్షిణాఫ్రికా జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించినప్పటికీ, తమ ఫుట్‌బాల్ చరిత్రలోనే మొదటిసారి ప్రపంచకప్ నాకౌట్ దశకు చేరుకుని గర్వంగానే వెనుదిరిగింది. అమెరికా, కెనడా, మెక్సికో దేశాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఫిఫా ప్రపంచకప్ 2026' సరికొత్త రికార్డులను సృష్టిస్తోంది. శనివారంతో ముగిసిన టోర్నీ గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లను వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా రికార్డు స్థాయిలో అభిమానులు తరలివచ్చారు. కేవలం గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లకే రికార్డు స్థాయిలో 46 లక్షలకు పైగా మంది అభిమానులు స్టేడియాలకు హాజరైనట్లు అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య అధికారికంగా ప్రకటించింది.



## లైంగిక ఆరోపణలతో చిక్కుల్లో పడ్డ కేప్ వెర్డే

2026 ఫిఫా ప్రపంచ కప్?లో నాకౌట్ దశకు అర్హత సాధించి చరిత్ర సృష్టించిన కేప్ వెర్డే ఇప్పుడు చిక్కుల్లో చిక్కుకుంది. ఆ జట్టు కెప్టెన్ ర్యాన్ మెండిస్‌పై అత్యాచార ఆరోపణలు వచ్చాయి. రౌండ్ 32లో అర్జెంటీనాతో మ్యాచ్?కు సిద్ధమవుతున్న ఈ సమయంలో మెండిస్‌పై ఈ సంచలన ఆరోపణలు కేప్ వెర్డే టీమ్?ను కుదిపేస్తున్నాయి. అయితే లైంగిక వేధింపుల ఆరోపణలను తాము తీవ్రంగా పరిగణిస్తున్నామని, సంబంధింత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని ఫిఫా తెలిపింది. ఈ విషయాన్ని బ్రెజిల్?కు చెందిన 'గ్లోబో' మీడియా సంస్థ నివేదించింది. ఆ నివేదిక ప్రకారం ఈ ఘటన 2026 మార్చిలో జరిగింది. ఈ ఏడాది న్యూజిలాండ్‌లో జరిగిన ఫిఫా సిరీస్ టోర్నమెంట్?లో కేప్ వెర్డే టీమ్ ట్రాన్స్‌లేటర్?గా పనిచేస్తున్న తనపై మార్చి 27న మెండిస్ అత్యాచారం చేశాడని బ్రెజిలియన్ మహిళ ఫిర్యాదు చేసింది. ఆక్లాండ్‌లోని తన హోటల్ గదిలోకి, ఆ ఆటగాడు బలవంతంగా చొరబడి, తనపై లైంగికంగా దాడి చేశాడని ఆ మహిళ ఆరోపణలు చేసింది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడినట్లు వైద్య పరీక్షలు తేలిందని ఆ నివేదిక పేర్కొంది. ఆమె ఈ విషయాన్ని జట్టులోని ముగ్గురు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, వారు దీనిపై స్పందించలేదని గ్లోబో నివేదిక పేర్కొంది.బ్రెజిల్ మహిళ ఆరోపణలపై ఫిఫా స్పందించింది. ఈ విషయాన్ని సీరియస్?గా పరిగణిస్తున్నామని తెలిపింది. అలాగే ఈ విషయంలో న్యూజిలాండ్ అధికారులతో

## మ్యారేజ్ పుకార్లకు కావ్య మారన్ చెక్!

ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ అయిన కావ్య మారన్ వివాహానికి సంబంధించి ఒక కీలకమైన అప్‌డేట్ బయటపడింది. ఫేమస్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్‌తో ఆమె వివాహంపై ఖాయమైందని తెలుస్తోంది. అయితే, కావ్య వివాహం అకస్మాత్తుగా చర్చనీయాంశంగా ఎలా మారిందనే ప్రశ్న తలెత్తుతోంది. నిజానికి, అనిరుద్ధ మామ, నటుడు వైజీ మహేంద్ర, కావ్య, అనిరుద్ధల వివాహం గురించి మాట్లాడారు. కేపీటీవీకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో, అనిరుద్ధ వివాహం గురించిన ప్రశ్నకు వైజీ మహేంద్ర స్పందిస్తూ, "అనిరుద్ధ చాలా కూల్‌గా ఉండే అబ్బాయి. నాకు తెలిసిన సమాచారం ప్రకారం, కావ్య మారన్‌తో అతని వివాహం దాదాపు ఖరారైంది. అతను చాలా పెద్ద కుటుంబంలోకి అడుగుపెడుతున్నాడు. ఈ సందర్భంగా నేను అతనికి అభినందనలు తెలియజేయాలనుకుంటున్నాను" అని అన్నారు. కావ్య మారన్ గురించి మాట్లాడుతూ, "కావ్య సాధారణ అమ్మాయి కాదు. అంత పెద్ద ఐపీఎల్ జట్టును నిర్వహించగల సామర్థ్యం ఆమెకు ఉంది. ఆమె తన తండ్రి నుంచి వ్యాపార నైపుణ్యాలను వారసత్వంగా పొందింది.



## ఇంగ్లాండ్ సిరీస్‌లో వైభవ్‌ను ఆడించాలి అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే



ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో భారత టాప్ ఆర్డర్ ఘోరంగా వైఫల్యం చెంది, చరిత్రలోనే తొలిసారి సిరీస్ ఓడిపోవడంతో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీని ఆడించకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే స్పందించాడు. వైభవ్ అంతర్జాతీయ క్రికెట్‌కు వంద శాతం సిద్ధంగా ఉన్నాడని, అయితే సంజూ శాంసన్ వంటి సీనియర్లకు తగినంత సమయం ఇవ్వడం కోసమే అతడిని వెయిటింగ్‌లో ఉంచామని స్పష్టం చేశాడు. ఐపీఎల్ 2026తో పాటు ఇటీవల జరిగిన ట్రై సిరీస్‌లోనూ అదరగొట్టిన 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌లో ఆడించకపోవడంపై టీమిండియా మేనేజ్‌మెంట్‌పై ప్రశ్నల వర్షం కురుస్తోంది. బ్యాటర్ల దారుణ ప్రదర్శనతో చరిత్రలోనే తొలిసారిగా ఐర్లాండ్ చేతిలో భారత్ ఓడిపోవడంతో విమర్శలు తీవ్రత మరింత ఎక్కువైంది. సూపర్ ఫామ్‌లో ఉన్న వైభవ్‌ను ఆడించకపోవడంపై మాజీలు సైతం గుర్రుగా ఉన్నారు. ఇదే విషయంపై టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే మాట్లాడాడు. దీనిపై వివరణ ఇచ్చాడు. "వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఈ విషయంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. అదే సమయంలో సంజూ శాంసన్ వంటి టీ20 ప్రపంచకప్ 2026 హీరో కూడా జట్టుతోపాటు ఉన్నాడు. ఐపీఎల్‌లో వీరిద్దరూ మెరుగైన ప్రదర్శన చేశారు. ఆటగాళ్లకు భరోసా ఇవ్వడంతోపాటు.. తమను తాము నిరూపించుకునేందుకు జట్టులో వారికి తగినంత సమయం కల్పిస్తామనే సందేశాన్ని అందించడం చాలా ముఖ్యం. దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని మేం ముందుకు సాగుతాం" అని ర్యాన్ టెన్ డస్కాటే వివరించాడు. ఇదే సమయంలో వైభవ్.. ఎప్పుడు డెబ్యూ చేస్తాడనే విషయంపై కూడా మాట్లాడాడు.




## రగ్బీ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 ఛాంపియన్‌గా అవతరించిన హైదరాబాద్ హీరోస్!

హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన హెచ్‌ఎస్‌బీసీ రగ్బీ ప్రీమియర్ లీగ్ (ఆర్‌పీఎల్) రెండో సీజన్ ఫైనల్స్‌లో హైదరాబాద్ హీరోస్ జట్టు అద్భుతమైన ప్రదర్శనతో ముంబై డ్రీమర్స్‌ను 41-17 స్కోరుతో చిత్తు చేసి చాంపియన్‌గా అవతరించింది. ఆదివారం జరిగిన ఈ మెగా ఫైనల్ మ్యాచ్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీఎంఆర్ స్పోర్ట్స్, రగ్బీ ఇండియా సంయుక్త అధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్ భారతీయ రగ్బీకి కొత్త మైలురాయి అయింది. ప్రపంచ స్థాయి ఆటగాళ్లు, భారీ ప్రేక్షకులు, మహిళల లీగ్‌తో పాటు ఈ సీజన్ అన్ని విధాలా విజయవంతంగా ముగిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ హీరోస్ జట్టుకు ట్రోఫీని బహూకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ూూా=+ చైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు కూడా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్‌ను వీక్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆటగాళ్ల స్ఫూర్తిని ప్రశంసించారు. ఈ ఈవెంట్ హైదరాబాద్‌ను క్రీడా హబ్‌గా మార్చడంలో కీలక పాత్ర పోషించింది. జీఎంఆర్ గ్రూప్ కార్పొరేట్ చైర్మన్ కిరణ్ కుమార్ గ్రాంధి, మెగాస్టార్ చిరంజీవి, పీవీ సింధు, మృణాళ్ ఠాకూర్ వంటి ప్రముఖులు కూడా ముగింపు వేడుకలకు హాజరై ఈ క్రీడను మరింత ఆకర్షణీయం చేశారు.హైదరాబాద్ హీరోస్ జట్టు ఫైనల్‌లో క్లినికల్ ప్రదర్శనతో ముంబైని అధిగమించింది. మ్యాచ్ ప్రారంభంలో ముంబై బంతి నియంత్రణ సాధించినా, హైదరాబాద్ బలమైన డిఫెన్స్‌తో ఎదురుదాడులు చేసి ఆధిక్యం సాధించింది. ఫ్రాన్సిస్కో కాస్కుల్లోలా, తైతైఫోనో తావితాకు, శివమ్ శుక్లా, మాన్యుయెల్ మోరెనో, మారిస్ లాంగ్ వంటి ఆటగాళ్ల అద్భుత ప్రదర్శన హైదరాబాద్ విజయానికి కీలకమైంది. విరామ సమయానికి హైదరాబాద్ పూర్తి నియంత్రణలో ఉంది.






ప్రజావీక్షణం
దినపత్రిక


# రెండు సినిమాలే అయినా ఎన్నో యుద్ధాలు చేశాం

## రాహుల్ సాంకృత్యాయన్‌కు విజయ్ బర్త్‌డే విషెస్

విజయ్ దేవరకొండ హీరోగా రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'రణబాలి'. నేడు రాహుల్ పుట్టినరోజు సందర్భంగా విజయ్ ఆయనకు విషెస్ చెప్పారు. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'టాక్సీవాలా'ను గుర్తుచేసుకున్నారు. టాక్సీవాలా' వచ్చి తొమ్మిదేళ్లు దాటింది. ఈ తొమ్మిదేళ్లలో మనమిద్దరం ఎన్నో విషయాల్లో ఎదిగాం. అర్థవంతమైన కథలు రాయాలి.. ప్రేక్షకులను అలరించాలనే నీ పట్టుదలలో.. నీ పాత్రకు ప్రాణం పోయాలనే నా తపనలో ఎలాంటి మార్పు రాలేదు. మనం కలిసి చేసింది కేవలం రెండు సినిమాలే.. అయినా వాటి కోసం ఎన్నో యుద్ధాలు చేశాం. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాం. అన్ని అడ్డంకుల మధ్య విడుదలైన మన మొదటి సినిమా. ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఇప్పుడు రెండో చిత్రానికి కూడా నేను నీకు తోడుగా ఉన్నాను. మనం మళ్లీ ఆ ప్రేక్షకాదరణను పునరావృతం చేద్దాం. విజయాన్ని అందుకుందాం అని విజయ్ దేవరకొండ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. రాహుల్ సినిమాలో భాగమవడం తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నట్లు విజయ్ తెలిపారు. ఆయన పనితనాన్ని ప్రపంచం చూడబోతున్నందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని పేర్కొన్నారు. విజయ్ దేవరకొండకు జోడీగా రష్మిక నటిస్తోన్న ఈ సినిమా సెప్టెంబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'రణబాలి' చిత్రం రూపొందుతోంది.






# మెగా ఫోన్ పట్టిన రామ్ పోతినేని

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని తన సినీ కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ప్రస్తుతం రాపో23' పేరుతో తెరకెక్కుతున్న ఈ చిత్రం రామ్ కెరీర్‌లోనే అత్యధిక బ్జడెట్‌తో రూపొందుతున్న సినిమాగా నిలవనుంది. ఈ సినిమాతో రామ్ కేవలం హీరోగానే కాకుండా దర్శకుడిగా కూడా కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టడం విశేషం. ఇప్పటివరకు నటుడిగా తనదైన గుర్తింపు తెచ్చుకున్న రామ్, ఈసారి మెగా ఫోన్ పట్టి దర్శకుడిగా కూడా తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. అంతేకాకుండా ఈ చిత్రానికి సంబంధించిన ఒరిజినల్ స్టోరీని కూడా స్వయంగా రామ్ రాసినట్లు చిత్ర బృందం ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో సంప్రదాయబద్ధంగా 'రాపో23' పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సినీ ప్రముఖులు, కుటుంబ సభ్యులు హాజరయ్యారు. నిర్మాత కృష్ణ పోతినేని స్క్రిప్ట్‌ను రామ్‌కు అందజేయగా, సీనియర్ నటుడు మురళీమోహన్ ముహూర్తపు షాట్‌కు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ నిర్మాత పీవీ రవికిశోర్ క్లాప్ కొట్టగా, తొలి షాట్‌కు స్వయంగా రామ్ దర్శకత్వం వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం రెగ్యులర్ షూటింగ్ కూడా ప్రారంభమైంది. రామ్‌తో పాటు ప్రధాన తారాగణం ఇప్పటికే సెట్స్‌లో జాయిన్ అయినట్లు సమాచారం. ఈ చిత్రాన్ని కృష్ణ పోతినేని నూతనంగా స్థాపించిన 'రాపో సినిమాటిక్స్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. రామ్ కెరీర్‌లోనే అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతోంది. నిర్మాణ విలువలు, సాంకేతిక నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా సినిమాను రూపొందించనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.



# వైజాగ్ వేదికగా నేడు లెనిన్ ట్రైలర్ విడుదల

అక్కినేని అఖిల్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాస్ కంబ్యాక్ మూవీ 'లెనిన్' ఇప్పుడు ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొనగా, తాజాగా ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది. చిత్ర బృందం 'లెనిన్' థియేట్రికల్ ట్రైలర్‌ను జూన్ 30న విశాఖపట్నంలో గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని ప్రముఖ శరత్ థియేటర్‌లో ఈ ఈవెంట్ జరగనుంది. ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖిల్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోస్టర్‌లో అఖిల్ పూర్తిస్థాయి రస్టిక్ లుక్‌లో సైకిల్ తొక్కుతూ కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. 'ఏజెంట్' తర్వాత అఖిల్ నుంచి వస్తున్న ఈ సినిమా ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి పూర్తిస్థాయి మాస్ యాక్షన్ కథను ఎంచుకోవడం విశేషం. ఈ చిత్రంలో అఖిల్ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై మంచి అంచనాలు నెలకొన్నాయి. జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'లెనిన్' చిత్రం అఖిల్ కెరీర్‌లో అత్యంత కీలకమైన సినిమాగా భావిస్తున్నారు.




# ఇరుముడి కట్టు లిరికల్ వీడియో విడుదల

మాస్ మహారాజా రవితేజ హీరోగా దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ 'ఇరుముడి' సినిమాపై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన తొలి పాట 'ఇరుముడి కట్టు' ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయ్యప్ప స్వామి భక్తి నేపథ్యంలో రూపొందిన ఈ గీతం భక్తి భావాలను మళ్లీ మళ్లీ గుర్తు చేసేలా ఉండటంతో సోషల్ మీడియాలో మంచి స్పందనను సొంతం చేసుకుంది. సోమవారం చిత్ర బృందం విడుదల చేసిన ఈ లిరికల్ వీడియోలో రవితేజ భక్తి పారవశ్యంలో మునిగిపోయిన తీరు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ ప్రారంభమయ్యే ఈ పాట, చివరి వరకు భక్తి రసాన్ని కొనసాగిస్తూ శ్రోతలను అలరిస్తోంది. పాటలో అయ్యప్ప మాలధారణలో కనిపించిన రవితేజ, భక్తి భావాలతో నిండిన స్టెప్పులు వేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన లుక్, ఎక్స్‌ప్రెషన్స్, పాట చిత్రీకరణకు సంబంధించిన విజువల్స్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచాయి.




# బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మూవీ అరుదైన రికార్డు

టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తన కెరీర్‌లో అరుదైన డిజిటల్ మైలురాయిని అందుకున్నారు. పలువురు స్టార్ హీరోలకు కూడా సాధ్యం కాని ఘనతను ఆయన సొంతం చేసుకుని సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన 2017 యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జయ జానకి నాయక' హిందీ డబ్బింగ్ వెర్షన్ యూట్యూబ్‌లో ఏకంగా 1 బిలియన్ (100 కోట్ల) వ్యూస్ సాధించి సంచలనం సృష్టించింది. 'ఖుంఖార్' పేరుతో ప్రముఖ యూట్యూబ్ ఛానెల్‌లో విడుదలైన ఈ చిత్రం సంవత్సరాలు గడిచినా ప్రేక్షకాదరణను ఏమాత్రం కోల్పోలేదు. నెమ్మదిగా వ్యూస్ పెంచుకుంటూ వచ్చిన ఈ సినిమా ఇప్పుడు వంద కోట్ల వ్యూస్ మార్క్‌ను దాటడం విశేషం. దీంతో భారతీయ సినీ చరిత్రలో ఈ అరుదైన ఘనత సాధించిన చిత్రాల జాబితాలో చోటు దక్కించుకుంది. ఈ రికార్డుతో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పేరు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. యూట్యూబ్‌లో ఒక ఫుల్ లెంగ్త్ డబ్బింగ్ సినిమాకు 1 బిలియన్ వ్యూస్ సాధించిన తొలి తెలుగు హీరోగా ఆయన నిలిచారు. టాలీవుడ్‌కు చెందిన అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు హిందీలో డబ్ అయ్యి యూట్యూబ్‌లో విడుదలైనప్పటికీ, ఒక్క సినిమాతో ఈ స్థాయి వ్యూస్‌ను అందుకోవడం ప్రత్యేకమైన విజయంగా చెప్పవచ్చు. ఈ సినిమాలో రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించగా, జగపతిబాబు, శరత్ కుమార్ కీలక పాత్రలు పోషించారు. థియేటర్లలో డీసెంట్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం, డిజిటల్ ఎ÷-లాట్‌ఫామ్‌లలో మాత్రం అసాధారణ ఆదరణను దక్కించుకుంది.






# విశ్వనాథ్ అండ్ సన్స్ విడుదలకు సిద్ధం

ప్రస్తుతం 'కరుప్పు' సినిమా భారీ విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్నారు హీరో సూర్య. అదే ఉత్సాహంతో తన కొత్త సినిమా గురించి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య హీరోగా నటిస్తున్న చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త అభిమానుల ఉత్సాహాన్ని రెట్టింపు చేస్తోంది. ఈ సినిమాలో సూర్య అభిమానులకు ఓ స్పెషల్ ట్రీట్ ఇవ్వనున్నారు. 2014లో వచ్చిన 'అంజన్' మూవీలో 'ఏక్ దో తీన్' పాట పాడిన సూర్య.. మళ్లీ ఇన్నాళ్లకు ఈ సినిమా కోసం గొంతు సవరించుకున్నారు. ఇందులో సూర్య స్వయంగా ఓ పాట పాడారు. ఇదొక పూర్తి స్థాయి హుషారైన డ్యాన్స్ నంబర్ అని తెలుస్తోంది. ఈ పాటకు జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం ఇవ్వగా.. కెన్ కరుణాస్ లిరిక్స్ అందించారు. ఈ విషయాన్ని జీవీ ప్రకాష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. సూర్య పాడిన ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలవనుంది. ఇటీవల ఈ సినిమాలోని 'నేనో బటర్‌ఫ్లై' పాటకు మంచి స్పందన వచ్చింది.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com